మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | TADEPALLIGUDEM | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

హైదరాబాద్ | సంపుటి: 3 • సంచిక: 22 • పేజీలు: 8+8 • వెల: రూ.5 | సోమవారం • 21-1-2019 | www.manamnews.com | /manamnews



నేటి నుంచే 'మహారుద్ర...' యాగం

ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహణ

ఏర్పాట్లను పరిశీలించిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, జనవరి 20,(మనం ప్రతినిధి):

తెలంగాణ సీఎం కేసీఆర్ తలపెట్టిన మరో మహా యజ్ఞం.. చతుర్వేద మహారుద్ర సహిత సహస్ర చండీ యాగం నేడు ప్రారంభం కానున్నది. తన వ్యవసాయ క్షేత్రంలో వేద పండితుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఘనంగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు పడి, రైతులు సుభిక్షంగా ఉండేలా, ఇతర అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరాఘాటంగా కొనసాగేలా అమ్మవారి అనుగ్రహం కోసమే ముఖ్యమంత్రి ఈ యాగం చేస్తున్నట్లు సమాచారం. 25వ తేదీ వరకూ జరుగనున్న ఈ మిగతా 2లో..

ఆయుష్మాన్ భారత్ కంటే ఆరోగ్యశ్రీయే బెస్ట్

ప్రగతిసాధనలో దేశంలో మన రాష్ట్రమే ఫస్ట్

- ప్రాజెక్టులపై రూ.99 వేల కోట్లు ఖర్చు చేసినం
- ఈఎన్‌టీ శిబిరాలను కూడా నిర్వహిస్తం..
- గ్రామాల్లో బీటీ రోడ్లు వేసిన ఘనత మాదే
- నీతి ఆయోగ్ సిఫార్సు చేసినా కేంద్రం పైసలివ్వలేదు
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో కేసీఆర్
- అసెంబ్లీలో పలువిషయాలపై మాట్లాడిన ముఖ్యమంత్రి



హైదరాబాద్, జనవరి 20, (మనం ప్రతినిధి):

కేసీఆర్ కిట్‌లో కేంద్ర ప్రభుత్వం వాటా ఏమాత్రం లేదని, రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే కేసీఆర్ కిట్ అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి స్పష్టం చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ అనంతరం విపక్ష సభ్యులు లేవనెత్తిన పలు అంశాలపై సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తెచ్చిన ఆరోగ్యశ్రీ పథకం చాలా మంచి పథకమని అన్నారు. ఇప్పుడు కేంద్రం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ కంటే ఆరోగ్యశ్రీనే బాగా ఉంది. అందుకే ఆయుష్మాన్ భారత్‌లో చేరలేమని ప్రధానికి చెప్పాం. కేంద్రం ఇచ్చే నిధులు రాష్ట్ర ప్రభుత్వాల హక్కు తప్ప దయాక్షిణ్యం కాదన్నారు. ఆర్థిక ప్రగతిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ 1 గా ఉంది. జీఎస్టీ వసూళ్లలో దేశంలోనే నెంబర్ 1గా ఉన్నామన్నారు. ఎవరూ అడగకుండానే కంటివెలుగు కార్యక్రమం ప్రవేశపెట్టామని సీఎం కేసీఆర్ అన్నారు. కంటి వెలుగు పథకం కింద ఇప్పటి వరకు 1.32 కోట్ల మందికి పరీక్షలు జరిగాయన్నారు. తెలంగాణ మిగతా 2లో..



పదవులు వారసత్వంగా వచ్చినవి కావు

నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు

ఎమ్మెల్యేలను ఉద్దేశించి మాట్లాడిన స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

తెలంగాణ అసెంబ్లీని దేశంలోనే పేరు తెచ్చుకునేలా నిర్వహిస్త

ముగిసిన తెలంగాణ శాసనసభ రెండో సమావేశాలు

హైదరాబాద్, జనవరి 20, (మనం ప్రతినిధి):

'నాకొచ్చిన పదవులేవీ వారసత్వంగా వచ్చినవి కావు..' అని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ శాసనసభ తొలి సమావేశాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీకి వచ్చిన అందరికీ అభినందనలు తెలియజేశారు. శాసన సభాపతిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సీఎం కేసీఆర్ తో పాటు అన్ని పార్టీల నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవి వల్ల తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు న్యాయం జరగాలంటే సభలో అన్ని రంగాలపై చర్చలు జరపాల్సిన అవసరముందన్నారు. ఈ చర్చలను నడిపించడంలో సభ్యులందరూ నాతో సహకరిస్తారని, హుందాగా వ్యవహరిస్తారని నాకు నమ్మకముందన్నారు. కేసీఆర్ కేబినెట్‌లో నేను వ్యవసాయ శాఖా మంత్రిగా పని చేశానని, నేడు వ్యవసాయ రంగం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.

రైతుబంధు, రైతుబీమా, 24గంటల కరెంట్ అమలు చూసి దేశంలో నేతలందరూ ఆశ్చర్యపోతున్నారన్నారు. తెలంగాణ శాసనసభను సైతం దేశానికి ఆదర్శంగా ఉండేలా మంచి ప్రణాళికలతో ముందుకు మిగతా 2లో..



రాహుల్ ప్రధాని అభ్యర్థే

నా మాటల్లో తప్పేముంది

తమిళులు కూడా కోరుకుంటున్నారు

వారంతా రాహుల్ వైపే: స్టాలిన్

7



సిద్దరామయ్యకు బెంజికారు

ముహూర్తం

శ్రీ చాంద్రమాన విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు, పుష్యమాసం; తిథి: పౌర్ణమి ఉ.11.43 వరకు; తదుపరి: బహుళపక్షం పాడ్యమి; నక్షత్రం: పునర్వసు ఉ.6.12 వరకు; తదుపరి: పుష్యమి తె.4.41 వరకు; వర్జ్యం: ప.1.42 నుంచి 3.11 వరకు; దుర్ముహూర్తం: ప.12.32 నుంచి 1.20 వరకు; తదుపరి: ప.2.44 నుంచి 3.33 వరకు; రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు; యమగండం: ఉ.10.30 నుంచి 12.00 వరకు; అమృతఘుడియలు: రా.10.42 నుంచి 11.53 వరకు;

వాతావరణం



సోమవారం వాతావరణం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. రాత్రి ఉష్ణోగ్రతలు యథవిధిగా కొనసాగుతాయి. గంటకు 14 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి.

గరిష్ఠ ఉష్ణోగ్రత: 32 డిగ్రీలు

కనిష్ఠ ఉష్ణోగ్రత: 17 డిగ్రీలు

కొట్టుకున్న కర్ణాటక ఎమ్మెల్యేలు



రిసార్ట్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల తన్నులాట

హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు.. ఛాతిలో నొప్పివల్లే ఆస్పత్రికి: కాంగ్రెస్



బెంగళూరు, జనవరి 20:

కర్ణాటకలో రిసార్ట్స్ రాజకీయాలు వేడెక్కాయి. బెంగళూర్‌లోని ఈగల్టన్ రిసార్ట్స్‌లో సేదతీరుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య ఘర్షణ జరిగినట్టు తెలిసింది. ఇద్దరు కాంగ్రెస్ శాసనసభ్యులు బాహాబాహీకి తలపడగా, ఈ అంశాన్ని కాంగ్రెస్‌లో కీచులాటలకు సంకేతంగా బీజేపీ ప్రచారం చేస్తోంది. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆనంద్ సింగ్, జేఎన్ గణేష్‌ల మధ్య వాగ్వాదం జరగ్గా సింగ్ మిగతా 2లో..

మహిళ సాధికారతకు పురుషులు సహకరించాలె

ప్రతిఒక్కరూ బాధ్యతగా తోడ్పాటునందించాలె

అంతర్జాతీయ సదస్సు ముగింపు సభలో ఎంపీ కవిత

ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ నరసింహన్



హైదరాబాద్, జనవరి 20, (మనం ప్రతినిధి):

మహిళలు సాధికారత సాధించేందుకు పురుషులు సహకరించాలని నిజామాబాద్ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో మూడు రోజులపాటు తెలంగాణ జాగృతి అంతర్జాతీయ యువ నాయకత్వ సదస్సును నిర్వహించింది. ఆదివారం సాయంత్రం జరిగిన ముగింపు సమావేశానికి తెలంగాణ గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీకవిత మాట్లాడుతూ.. సమాజంలో మిగతా 2లో..

ఆధార్‌కార్డుతో నేపాల్‌కు

భూటాన్‌కు కూడా వెళ్లొచ్చు

కానీ.. 15-65 ఏళ్లవారికి నో చాన్స్

కేంద్ర హోం శాఖ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 20:

మన పొరుగు దేశాలు నేపాల్, భూటాన్‌లకు వీసా లేకుండా కూడా వెళ్లొచ్చన్న విషయం మనకు తెలిసిందే. కేవలం పాస్‌పోర్ట్ ఉంటే చాలు ఈ దేశాలకు భారత పౌరులు ఎవరైనా వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే 15 ఏళ్ల లోపు, 65 ఏళ్లు పైబడిన భారత పౌరులకు ఇప్పుడు మరో అవకాశం వచ్చింది. వీళ్లు కేవలం ఆధార్ కార్డు చూపించినా సరే ఈ రెండు మిగతా 2లో..





బస్సుయాత్ర!

మళ్లీ ప్రజల చెంతకు వైసీపీ అధినేత

- వ్యూహాత్మకంగా జగన్ అడుగులు
- విభేదాలున్న నియోజకవర్గాలపై దృష్టి
- పాదయాత్రలో అభ్యర్థుల ఎంపికపై స్పష్టత
- ప్రజల్లోకి నవరత్నాలు తీసుకెళ్లేందుకు సిద్ధం
- మరి కొన్ని పార్టీ కార్యక్రమాల రూపకల్పన

2లో..

పండుగొచ్చింది

సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్

- ప్రారంభించిన మంత్రి సోమిరెడ్డి
- త్వరలో 8 వేల కోట్ల రుణాలు మాఫీ
- నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తాం
- పోలవరం పనులు 64 శాతం పూర్తి
- సూళ్లూరుపేటకు అంతర్జాతీయ గుర్తింపు

2లో..







నేటి నుంచే 'మహారుద్ర...' యాగం

(మొదటి పేజీ తరువాయి)

యాగాన్ని సుమారు 300 మంది రుత్వికులు సహస్ర మహా చండీ యాగాన్ని నిర్వహించను న్నారు. యాగశాల పనులను శారదా పీఠం వేద బ్రాహ్మణులు ఏర్పాట్లు చేశారు. యాగశాల నిర్మాణం, ఇతర ఏర్పాట్లను కేసీఆర్ ఆదివారం పరిశీ లించారు. ముందుగా గోపూజ చేసిన తరవాత యాగం ప్రారంభమవుతుంది. ఈనెల 25వ తేదీన పూర్ణాహుతి.

మహిళ సాధికారతకు పురుషులు సహకరించాలె

(మొదటి పేజీ తరువాయి)

సగ భాగం అయిన మహిళలు...ఆ స్థాయిలో వారు ఎదిగేందుకు అవకాశాలు కల్పించాలని కోరారు. రెండు రోజుల పాటు జరిగిన సదస్సుకు 50 శాతంకు పైగా మహిళా ప్రతినిధులు హాజరయ్యారు అని చెప్పారు. సదస్సుకు హాజరైన యూత్ మహిళలు ఎదిగేందుకు అందించాల్సిన తోడ్పాటును బాధ్యతగా నెరవేర్చాలని కవిత ప్రతినిధులను కోరారు. గాంధేయ మార్గంలో సుస్థిర అభివృద్ధి, ఆవిష్కరణలు అంశంపై సదస్సు అన్నీ కోణాల్లో విస్త తంగా చర్చించింది అని కవిత చెప్పారు. తెలంగాణ జాగ తి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించే ఉద్దేశ్యంతో నైపుణ్య శిక్షణ, అభివ ద్ధి కేంద్రాలను నిర్వహిస్తోందని తెలిపారు. గవర్నర్ నరసింహన్ స్కిల్స్ సెంటర్ ను ప్రారంభించారని కవిత చెప్పారు. ఇప్పటి వరకు 19 వేల మంది నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చామని, వారిలో 15 వేల మందికి పైగా ఉద్యోగాలు లభించాయని తెలిపారు.యూత్ ఆచీవర్ అవార్డు గ్రహీత మాలోవతు పూర్ణ మనందరికీ గర్వకారణం అన్నారు. పూర్ణ , రెజ్లార్ బబిత లు నేటి యువతకు స్ఫూర్తి అన్నారు. వాటర్ మాన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన రాజేందర్ సింగ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన జన్మ దినం పురస్కరించుకుని తెలంగాణ లో అనేక నీటి సంరక్షణ కార్యక్రమాలు మొదలయ్యాయి..తెలంగాణ ప్రభుత్వం నీటి సంరక్షణ చేపడ్తూనే, నీటి వనరుల సద్వినియోగం కు క షి చేస్తున్నదని కవిత వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ అంతర్జాతీయ సదస్సుకు హాజరైన ప్రతినిధులకు పాలు అంశాలను వివరిస్తూ...భవిష్యత్ ప్రపంచ మార్గ నిర్దేశకులుగా తయారుకావాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్, రెజ్లర్ బబిత, మాలోవత్ పూర్ణ పాల్గొన్నారు.

ఐక్యతకు చిహ్నం

అహ్మదాబాద్, జనవరి 20: గుజరాత్ పర్యటనలో ఉన్న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఐక్యతా ప్రతిమను (స్టాట్యూ ఆఫ్ యూనిటి) సందర్శించి, సర్దార్ పటేల్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. సర్దార్ పటేల్ విగ్రహం భారతదేశ ఐక్యతకు చిహ్నమని, వారి దూరదృష్టికి భారతజాతి కృ తజ్ఞతా భావాన్ని కలిగి ఉంటుందని తెలిపారు. స్వరాజ్యం సంగ్రామ చరిత్రలో పటేల్ వంటి ఎంతో మంది మహనీయుల పాత్రను సరైన విధంగా ఆవిష్కరించలేదని, ఐక్యతా విగ్రహం అలాంటి అసమతౌల్యతను సరి చేస్తుందని అభిప్రాయపడ్డారు. భారతదేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ చూపిన చొరవ, దేశనిర్మాణంలో వారి క్రాంతదర్శనం మరచిపోలేని వని తెలిపారు. మొదటి ప్రధాని నెహ్రూకి, ఉపప్రధానిగా, హోం మంత్రిగా పటేల్ చేసిన సూచనలు నేటి కాలానికీ వర్తిస్తున్నాయని గుర్తు చేశారు. స్టాట్యూ ఆఫ్ యూనిటి సందర్శన అనంతరం సందర్శకుల పుస్తకంలో తన అభిప్రాయాన్ని పంచుకున్న వెంకయ్య, దేశ చరిత్ర గురించి, ఉన్నతమైన భారతమాత పుత్రుడి గురించి తెలుసుకోవడానికి ప్రతి ఒక్కరూ ఈ విగ్రహాన్ని సందర్శించాలని రాశారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఈ విగ్రహాన్ని నిర్మించేందుకు చొరవ చూపిన ప్రధాని నరేంద్ర మోదీకి అభినంద నలు తెలియజేశారు. ''ఈ చారిత్రక ఐక్యతా ప్రతిమను సందర్శిం చడం ఎంతో ఆనందంగా ఉంది. 182 మీటర్ల ఎత్తైన ఈ విగ్రం భారతదేశ ఏకత్వాన్ని సాకారం చేసిన సర్దార్ వల్లభ భాయ్ పటేల్ స్మృతి చిహ్నం. భారత దేశ సాంస్కృతికి ఐక్యతను, సామరస్యాన్ని సర్దార్ పటేల్ కాపాడారు'' అని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

ఆయుష్మాన్ భారత్ కంటే ఆరోగ్యశ్రీయే భేష్



(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం అమలు చేస్తున్న కంటివెలుగు పథకాన్ని సునేత్ర పేరుతో ఇతర రాష్ట్రాలు అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని సీఎం కేసీఆర్ వెల్లడించారు. త్వరలో చెవి, ముక్కు, గొంతు పరీక్షల శిబిరాలు కూడా నిర్వహిస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు.

ప్రాజెక్టులపై రూ.99వేల కోట్ల ఖర్చు..

సాగునీటి ప్రాజెక్టులపై ఇప్పటివరకు రూ.99 వేల కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి రూ.లక్షా 17 వేల కోట్లు ఖర్చు చేయబోతున్నాం. మనకు కేటాయించిన నీటి వాటాను సంపూర్ణంగా వినియోగించుకునేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. కౌలు రైతుల సంక్షేమాన్ని చూనే బాధ్యత భూయజమానులే తీసుకోవాలని సీఎం కేసీఆర్ విజ్ఞప్తి చేస్తున్నాం.

ఊర్లల్లో బీటీ రోడ్లు..

మా రెండో ప్రాధాన్యం రోడ్లు..కొత్తగా ఏర్పడిన అన్ని గ్రామపంచాయతీలకు బీటీ రోడ్లు వేస్తమని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. పాత రోడ్లు అద్దాల్లాగా తీర్చిదిద్దేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి మేము ప్రకటించిన అన్ని హామీలు అమలు చేస్తం. నిరుద్యోగ భ తిని క్షుణ్ణంగా అధ్యయనం చేసి..ఎలాంటి లోటుపాట్లు లేకుండా అమలు చేస్తం. శాంతిభద్రతలు అద్భుతంగా అమలు కావడం మాకు గర్వకారణం. పోలీస్ కమాండ్ కంట్రోల్ అన్ని విభాగాలను సమన్వయం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదన్నారు.

కేంద్రం పైసా ఇయ్యలే..

మిషన్ కాకతీయ, మిషన్ భగీరథకు 24వేల కోట్ల నిదులు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫారసు చేసింది. కానీ కేంద్రం మనకు రూ.24 కూడా ఇవ్వలేదని సీఎం కేసీఆర్ అన్నారు. వచ్చే ఐదేళ్లలో తెలంగాణ సమకూర్చుకునే ఆదాయం, పెట్టే ఖర్చు రూ.10 లక్షల కోట్లపైనే ఉంటది. ఈ ఐదేళ్లలో 2 లక్షల 40 వేల కోట్లు అప్పు చెల్లించాలి. నాలుగు నుంచి ఐదు లక్షల కోట్లు అభివృద్ధి పనులకు ఉంటాయని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చలో పాల్గొన్న సభ్యులందరికీ సీఎం కేసీఆర్ కృతజ్ఞతలు తెలియజేశారు.



పండుగొచ్చింది

నెల్లూరు, జనవరి 20: నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభ మైంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్స్‌ను మంత్రి సోమిరెడ్డి పరిశీలించి అధికారులను అభినందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ.. విదేశాల నుంచి వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి నేలపట్టు ప్రాంతంలో పక్షులు విడిది చేసి సంతానోత్పత్తి తర్వాత వెళ్లడం ఆశ్చర్యకరమైన విషయమన్నారు. మొన్న సంక్రాంతి పండగ, నేడు పక్షుల పండగ, ఫిబ్రవరి మొదటి వారంలో పేదల పండగ జరగబోతోందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల రెట్టింపుతో పేద కుటుంబాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు. పేదల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంకా అనేక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. వ్యవసాయానికి కరెంట్ సరఫరాను 7 నుంచి తొమ్మిది గంటలకు పెంచారని చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవ పరిమితిని రూ. 2.5 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారని తెలిపారు. 2.70 కోట్ల మంది పేదల జీవితాలకు బీమా చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదేనని ప్రశంసించారు. రుణమాఫీకి సంబంధించి 8 వేల కోట్లు త్వరలో రైతుల ఖాతాలో జమ చేయబోతున్నామన్నారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ తో రుణమాఫీ చేసిన మొదటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాం కానీ ఒకరిని చూసి కాపీ కొట్టాల్సిన అవసరం లేద న్నారు. గాదావరి-పెన్నా నదులు అనుసంధానానికి శ్రీకారం చుట్టిన ఘనత చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు 64 శాతం పూర్తయ్యాయి. యుద్ధప్రాతిపదికన పనులను పూర్తిచేస్తూ రికార్డులు సృష్టిస్తున్నామన్నారు. 93 లక్షల మంది ఆడపడుచులకు 10 వేల చొప్పున పసుపు-కుంకుమ కానుక ఇచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని మరోసారి ఇదే ఆలోచన చేస్తుండటం శుభపరిణామన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఇవన్నీ చూసి కొందరికి రాత్రుళ్లు నిద్రపట్టడం లేదన్నారు. ప్రజల్లో సానుభూతి పొందాలని పిచ్చిపిచ్చి ప్రయోగాలు, దుర్మార్గమైన ఆలోచనలు చేస్తున్నారని తెలిపారు. శ్రీహరికోట రాకెట్ కేంద్రంతో పాటు పక్షుల విడిది కేంద్రంగా సూళ్లూరుపేట ప్రాంతానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం అందరం గర్వించదగిన విషయమన్నారు.

కొట్టుకున్న కర్ణాటక ఎమ్మెల్యేలు

(మొదటి పేజీ తరువాయి)

తలపై గణేష్ బాటిల్ విసిరికొట్టారని సమాచారం. గాయపడిన ఆనంద్ సింగ్‌ను ఆస్పత్రికి తరలించారని స్థానిక మీడియా వెల్లడించింది. కాగా ఆనంద్ సింగ్‌ను ఛాతీ నొప్పి రావడంతోనే ఆస్పత్రిలో చేర్పించినట్టు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఇక బీజేపీ నుంచి బేరసారాలు జరుగుతాయనే భయంతో పాటు సీఎల్పీ భేటీకి నలుగురు ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను రిసార్ట్స్‌కు తరలించిన సంగతి తెలిసిందే. జేడీఎస్-కాంగ్రెస్ సంకీర్ణ సర్కార్‌ను కూలదోసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. బీజేపీకి ఫిరాయిం చేందుకు గణేష్ ప్రయత్నిస్తున్నారన్న విషయంపై ఇద్దరి మధ్యా వాగ్వాదం చెలరేగింది. ఈ ఘర్షణలో గణేష్ మద్యం బాటిల్ తీసుకుని ఆనంద్ సింగ్ తలపై మోదినట్టు పార్టీ వర్గాల సమాచారం. గాయపడిన ఆనంద్ సింగ్‌ను శేషాద్రిపురంలోని అపోలో ఆసుపత్రిలో చేర్చారు. ఉదయం 7.05 గంటలకు ఆసుపత్రికి వచ్చిన ఆనంద్ సింగ్‌ను ఇన్- పేషెంట్ బ్లాక్‌లో చేర్చగా, ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నట్టు తెలు స్తోంది. పలువురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరవచ్చంటూ పెద్దఎత్తున ఊహా గానాలు చెలరేగడంతో గత శక్రవారం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఈగల్టన్ రిసార్ట్‌లో ఉంచారు. బలనిరూపణ కోసం ఈగల్టన్ రిసార్ట్‌కు రావా లంటూ తమ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ పార్టీ విప్ జారీ చేసింది. కాగా, రిసార్ట్‌లో తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు బాహాబాహీగా దిగారన్న వార్త లను కాంగ్రెస్ కొట్టిపారేసింది. ఇద్దరు ఎమ్మెల్యేలు కొట్టుకున్నారన్న వార్తల్లో ఎంతమాత్రం నిజం లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమా ర్ మీడియాకు తెలిపారు. 'గొడవా లేదు, దాడులూ లేవు, లిక్కర్ బాటిళ్లూ లేవు. మీరంటున్న ఇద్దరు ఎమ్మెల్యేలే మీడియాకు వివరణ ఇస్తారు. ఛాతీ నొప్పితోనే మా ఎమ్మెల్యే ఆసుపత్రిలో చేరారు' అని ఆయన చెప్పారు. కాగా, ఆసుపత్రిలో చేరిన ఆనంద్ సింగ్‌ను డీకే శివకుమార్ సోదరుడు, కనకపుర ఎమ్మెల్యే డీకే సురేష్ సహా పలువురు నేతలు పరామర్శించారు.

కాంగ్రెస్‌లో బీజేపీ భయం..

బీజేపీ తన ఎమ్మెల్యేలను వాపసు రప్పించుకుంటున్నా కాంగ్రెస్‌ను మాత్రం 'ఆపరేషన్' భయం వెంటాడుతోంది. తమ పార్టీకి చెందిన 75మంది ఎమ్మెల్యేలను మరో రెండు రోజులు రిసార్టులోనే ఉంచాలని తీర్మానించినట్లు తెలుస్తోంది. బీజేపీ ఆపరేషన్‌ను వదిలేసుకున్నా... కాంగ్రెస్ మాత్రం రిసార్టులోనే గడిపేందుకు గల కారణాలు అర్థం కావడం లేదు. కానీ ఇప్పటికప్పుడు బీజేపీ వెనుకడుగు వేసినా నెలాఖరు రోజుల్లో జరిగే శాసనసభ సమావేశాలలో బీజేపీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నట్లు సమాచారంతోనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను రిసార్టుల్లో ఉంచి వారిని బుజ్జగించే యత్నం చేస్తున్నారు. బీజేపీ ప్రలోభాలకు లొంగరాదని ఐదేళ్ళు అధికారం కొనసాగిస్తామని కేంద్రంలో అధికారంలోకి వస్తే మరింత మేలు చేకూరుతుందనే ఎమ్మెల్యేలకు హితబోధ చేస్తున్నట్లు తెలుస్తోంది.శుక్రవారం సీఎల్పీ జరగగా శనివారం మరోసారి 3 గంటలకు సీఎల్పీభేటీకి పిలుపునిచ్చారు. 75 మంది ఎమ్మెల్యేలను రిసార్టులలోనే ఉండడంతో అందరూ సమయానికి సమావేశానికి చేరుకున్నారు. అయితే సీఎల్పీ లీడర్ సిద్దరామయ్య 5 గంటల తర్వాత రిసార్టుకు చేరుకోవడంతో కొందరు ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గంటల తరబడి ఇలా కూర్చోబెడితే ఎలాగని ఆక్రోశం వ్యక్తం చేశారు. పనిలో పనిగా బడ్జెట్ అంశంపైనా ఇప్పుడే చర్చించాలని నేతలు నిర్ణయించారు. ఇందుకోసమే ఆదివారం హుటాహుటిన కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ వేణుగోపాల్ బెంగళూరుకు వచ్చారు. దీన్ని బట్టి మరో ఒకటి రెండు రోజులు ఎమ్మెల్యేలంతా రిసార్టులోనే గడిపే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ఈగల్టన్‌లో అందరికీ సరిపడేనన్ని గదులు లేకపోవడంతో దాదాపు 30మందికి వండర్‌లా రిసార్టులో బస ఏర్పాటు చేశారు.





పదవులు వారసత్వంగా వచ్చినవి కావు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకు వెళ్తానన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ రంగంలో మొదటి స్థానంలో ఉందని తెలిపారు.


అదే విధంగా శాసనసభ వ్యవహారాలలో కూడా మొదటి స్థానంలో ఉండేలా సభ్యులందరూ సహకరించాలన్నారు.

సభలో కొత్త సభ్యులు అనుకోని సందర్భంలో ఏదైనా తప్పులు చేసినట్లయితే అందరి సహకారం వాళ్లకు ఉండాలనీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సభలో ఉన్న సభ్యులందరికీ సూచించారు. ముఖ్యంగా గవర్నర్ ప్రసంగం ప్రభుత్వ పాలనను దర్పణం పెట్టె విధంగా ఉందన్నారు.

గవర్నర్ ప్రసంగంపై సభలో అన్ని పార్టీల నుంచి ఐదుగురు సభ్యుల అనంతరం సీఎం మాట్లాడారని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. అయితే ప్రతి ఎమ్మెల్యే కూడా సభలో తమ సమయాన్ని వినియోగించుకోవాలని స్పీకర్ వారికి సూచించారు.

సభ నియమాలు నిబంధనలు కొత్త సభ్యులకు శిక్షణా తరగతులు ఉంటాయన్నారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి సభ్యునికి మాట్లాడే అవకాశం తప్పకుండా ఉంటుందనీ ఆయన చెప్పారు. గాడి తప్పి మాట్లాడిన వారిపై కూడా చర్యలు తప్పవని ఆయన ఈ సందర్భంగా సభ్యులకు సూచించారు. ఎమెల్యేలపై నమ్మకంతో సభకు పంపుతారనీ ఖచ్చితంగా అందరికి మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా, పార్టీ ఫిరాయింపు అంటే ఎమ్మెల్యేలు తమ సొంత ఇష్టంతో పార్టీ మారుతున్నారని, పార్టీల చేరికలపై తేడాలుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు నియమనిబంధాలతో పనిచేసే వ్యక్తులకు ఏ పదవి అయినా బరువుకాదన్నారు. త్వరలో, అసెంబ్లీ వ్యవహాల శాఖ వెబ్ సైట్ మరింత సాంకేతికత తో కూడిన ఆధునీకరణ చేస్తున్నామని ఈ సందర్భంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సభ్యులకు వెల్లడించారు.


ఆధార్‌కార్డుతో నేపాల్‌కు



(మొదటి పేజీ తరువాయి)

దేశాలకు వెళ్లొచ్చని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. గతంలో ఈ వయసుల వాళ్లు పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య సేవల కార్డు, రేషన్‌కార్డు చూపించి ఈ దేశాలకు వెళ్లే వాళ్లు. అయితే కొత్తగా ఈ జాబితాలోకి ఆధార్ కార్డును కూడా చేర్చారు. అయితే 15 ఏళ్ల పైబడి, 65 ఏళ్ల లోపు వయసున్న భారత పౌరులు మాత్రం ఆధార్ కార్డు చూపించి వెళ్లే అవకాశం లేదు. పాస్‌పోర్ట్, భారత ప్రభుత్వం జారీ చేసే ఫొటో ఐడీ కార్డు లేదా ఎన్నికల ఐడీ కార్డు చూపించి ఈ రెండు దేశాలకు వెళ్లొచ్చు. ప్రస్తుతం దేశంలో అన్ని రకాల ప్రభుత్వ సేవలను అందుకోవడానికి తప్పనిసరి అయిన ఆధార్ కార్డు ఇప్పుడు నేపాల్, భూటాన్‌లకు వెళ్లడానికి కూడా పనికొస్తున్నది. అయితే 15 ఏళ్ల లోపు, 65 ఏళ్ల పైబడిన వారికి మాత్రమే ప్రస్తుతం ఈ అవకాశం ఉంది.

బస్సుయాత్ర!



ఒంగోలు, జనవరి 20 (మనం న్యూస్ బ్యూరో): సుదీర్ఘ పాదయాత్ర చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తర్వాత ఏం చేయబోతున్నారు? ప్రస్తుతం లోటస్ పాండ్‌లో ఉన్న జగన్ దేనిపై దృష్టి పెట్టనున్నారు? ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ఆయన తీసుకోబోయే నిర్ణయాలే పార్టీకి జీవం పోయనున్నాయా? ఆ పార్టీ నేతలు కూడా అధినేత జగన్ నుంచి అదే ఆశిస్తున్నారు. పాదయాత్ర తర్వాత జగన్ స్టెప్ ఏంటి? ఇదే చర్చ ప్రస్తుతం వైసీపీలో జరుగుతోంది. జగన్ పాదయాత్ర ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. వచ్చీ రాగానే టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బృందంతో సమావేశమయ్యారు. ఫెడరల్ ఫ్రంట్‌పై చర్చించారు.

ప్రజల్లోకి నవరత్నాలు

వైసీపీ అధినేత జగన్ పాదయాత్ర పూర్తి చేసుకున్నారు. దాదాపు 14 నెలల పాటు 3600 కిలోమీటర్లకు పైగా సాగిన ఈ పాదయాత్ర వైసీపీ క్యాడర్‌లో ఫుల్లు జోష్ నింపేదనే చెప్పాలి. పార్టీ ప్లీనరీలో ప్రకటించిన నవరత్నాలను జగన్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగారు. చర్చ జరిగేలా చూడగలిగారు. ప్రత్యక్షంగా దాదాపు 120 నియోజకవర్గాల్లో పాదయత్ర ద్వారా పర్యటించిన జగన్ క్షేత్రస్థాయి సమస్యలను కూడా తెలుసుకున్నారు. వీటన్నింటిపై ఎక్కడికక్కడే స్పందించారు. వారికి హామీలు గుప్పించారు.

విభేదాలను పరిష్కరించే దిశగా..

పాదయాత్ర ప్రారంభం నుంచే కొన్ని నియోజకవర్గాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య విభేదాలు నెలకొన్నాయి. జగన్ పాదయాత్రలో కొందరు అభ్యర్థులను మాత్రమే ప్రకటించారు. ఎక్కువ స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన జోలికి పాదయాత్ర సమయంలో వెళ్లలేదు. ఒక్కొక్క నియోజకవర్గానికి ఇద్దరు ముగ్గురు ఇన్‌ఛార్జులున్నారు. పాదయాత్ర సమయంలోనే జగన్‌కు అభ్యర్థుల ఎంపికపై ఒక క్లారిటీ వచ్చిందని అంటున్నారు. దాదాపు వంద మంది అభ్యర్థుల జాబితాను ఇప్పటికే జగన్ రూపొందించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే కొన్ని స్థానాల్లో విభేదాలు మరింత ముదిరిపోయాయి. పార్టీ కార్యక్రమాలను కూడా విడివిడిగా చేస్తుండటం జగన్ దృష్టికి వచ్చింది. వెంటనే కొందరు నేతలను పాదయాత్ర శిబిరం వద్దకే పిలిపించుకుని క్లాసు తీసుకున్నారు. అయినా కొన్ని చోట్ల ఫలితం కన్పించలేదు.

బస్సుయాత్ర ప్రారంభంపై..

నియోజకవర్గాల వారీగా సమీక్షలను జగన్ త్వరలోనే ప్రారంభించనున్నట్టు సమాచారం. ఈ సమీక్షలకు తొలుత విభేదాలు తలెత్తిన నియోజకవర్గాల నేతలను ఆహ్వానించాలని పార్టీ నేతలకు ఆదేశాలు వెళ్లినట్టు తెలుస్తోంది. నేతల మధ్య విభేదాలకు ఫుల్ స్టాప్ పెట్టి త్వరలోనే మళ్లీ బస్సుయాత్ర చేయాలని జగన్ ప్లాన్ చేస్తున్నారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి జగన్ బస్సు యాత్ర చేయాలని నిర్ణయించినా, పార్టీ నేతలు కొందరు కొంత వాయిదా వేసుకుంటే మేలని సూచించినట్లు తెలుస్తోంది. ఒకేసారి అభ్యర్థులను ప్రకటించిన తర్వాత నేరుగా ప్రచారం చేయాలని కొందరు సూచిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసే దిశగా జగన్ మరికొన్ని కార్యక్రమాలను ఈ వారంరోజుల్లో రూపొందించనున్నట్లుతెలుస్తోంది. జగన్ వారం రోజుల పాటు నియోజకవర్గాల సమీక్షలతో తలమునకలవుతారన్నది పార్టీవర్గాల ద్వారా అందుతున్న సమాచారం.




నయన మనోహరం

- కృష్ణా తీరంలో గోవింద నామస్మరణ
- పున్నమీఘాట్‌లో శ్రీవారి నిత్యోత్సవాలు
- కన్నుల పండువగా సాగిన శ్రీదేవి.. భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి కళ్యాణం
- తిరుమల తరహాలో ప్రత్యేక పూజాధికాలు

విజయవాడ, జనవరి 20: రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కాంక్షిస్తూ శ్రీ లక్ష్మీ శ్రీనివాసా వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో కృష్ణా తీరంలోని పున్నమీఘాట్‌లో సర్వకార్య సిద్ధి మహాశాంతి హోమ సహిత శ్రీవారి నిత్యోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తుల గోవిందనామ స్మరణ నడుమ తెల్లవారు జామున సుప్రభాత సేవతో పాటుగా పూజాధికాలను అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తకంగా నిర్వహించారు. అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామ స్మరణ నడుమ వైఖాసన ఆగమయోక్తంగా కైంకర్యాలను నిర్వహించారు. తిరుమల తరహాలో నిర్మించిన నమూనా ఆలయంలో నిలువెత్తు స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. మాఢవీధుల్లో భక్తులకు అన్ని వసతులును కల్పించారు. నిత్యోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం కార్యక్రమంలో ఎటువంటి రుసుము లేకుండా తొలి రోజున 600 జంటలను భాగస్వామ్యం చేశారు. కళ్యాణం, ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు కట్టెపొంగలి, దద్దోజనం, లడ్డూ, వడ, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పది వేల మంది భక్తులకు అన్నసంతర్పణ గావించారు. ఈ సందరేంగా శ్రీలక్ష్మీ శ్రీనివాసా వాసవి సేవా సమితి అధ్యక్షులు దూపుగుంట్ల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు గరిమెళ్ళ నానయ్య చౌదరి (నాని) మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ శ్రీనివాసా వాసవి సేవా సమితి 13వ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఏడాది పున్నమీఘాట్‌లో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ నెల 27వ తేదీ వరకు జరిగే నిత్యోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు సూర్యోదయానికి పూర్వం సుప్రభాత సేవ మొదలు రాత్రి ఏకాంత సేవ వరకు తిరుమలలో కొలువైన అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీవేంకటేశ్వర స్వామివారికి జరిగే తరహాలో భక్తులను భాగస్వామ్యం చేస్తూ ఇక్కడ కూడా అన్ని పూజాధికాలు, ఆర్జిత సేవలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతిరోజూ సాయంత్రం వేళల్లో ఆధ్యాత్మిక రంగంలో పేరుగాంచిన ప్రముఖుల ప్రవచనాలు ఉంటాయన్నారు. స్వామివారి ఊంజల్ సేవను నిర్వహిస్తామన్నారు. శ్రీ లక్ష్మీ శ్రీనివాసా వాసవి సేవా సమితి ప్రధాన కార్యదర్శి మామిడి లక్ష్మీ వెంకట కృష్ణారావు, గౌరవాధ్యక్షురాలు మానేపల్లి లక్ష్మీకుమారి, కోశాధికారి ఉదయగిరి శ్రీనివాసులు, పలువురు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




మార్చి నాటికి మహబూబ్ నగర్‌లో

ఇంటింటికి మిషన్ భగీరథ జలాలు

హైదరాబాద్, జనవరి 20, (మనం ప్రతినిధి):

హైదరాబాద్ లోని పబ్లిక్ హెల్త్ ఈఎన్ సీ కార్యాలయంలో మహబూబ్ నగర్ పట్టణంలో మిషన్ భగీరథ పనులపై ఎమ్మెల్యే వి.శ్రీనివాస్ గౌడ్ ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పట్టణంలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులపై ఈఎన్సీ ధన్ సింగ్,ఎస్ ఎస్ దేవానంద్, ఈఈ విజయ భాస్కర్ రెడ్డి, మెగా సీజీఎం కళ్యాణ్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ మేనేజర్ సుబ్బారెడ్డిలతో కలసి ఆయన సమీక్షించారు. 14 ఈఎస్ఎల్ఆర్, జిఎల్ఎస్ఆర్, వాటర్ ట్యాంక్‌లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ట్యాంక్‌ల యొక్క పనుల స్థితిను చర్చించారు. ఇప్పటికి ఐదు ట్యాంకు నిర్మాణం పూర్తి అయ్యినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అయితే, ఈ ఫిబ్రవరిలోగా మిగతా అన్ని ట్యాంక్ ల నిర్మాణం పూర్తి చెయ్యాలని, ఆయన అధికారులను ఆదేశించారు. పట్టణంలో 310కి.మీ పైప్ లైన్ వేయవలసి ఉండగా, 285 కి.మీ పైప్ లైన్ లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. పట్టణంలో ఇప్పటికే 30,000 పాత నల్ల కనెక్షన్లు ఉన్నాయి. ఇవే కాకుండా 20,000 నూతన నల్ల కనెక్షన్లు ఇవ్వవలసి ఉందన్నారు. ఇందులో 7,000 నూతన కనెక్షన్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు. మిగతా 13,000 నూతన కనెక్షన్ల ను కూడా ఫిబ్రవరిలోగా పూర్తి చేయాలన్నారు. మార్చ్ నాటికి పట్టణంలో పూర్తి స్థాయిలో ఇంటింటికీ క ష్ణా జలాలను ప్రజలకు అందచేయాలనీ అధికారులకు సూచించారు. మహబూబ్ నగర్ పట్టణంలో 15రోజుకు ఒక్క సారి మంచి నీరు ఇచ్చే దిశ నుండి రోజు తప్పి రోజు ఇస్తున్నామనీ తెలిపారు. ప్రతిరోజు నీరు ఇచ్చే దిశగా ప్రణాళికలు రూపొందించాలని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులతో పాటు ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సీఎం కేసీఆర్ ఆశీర్వచనాలు పొందిన ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

కోడంగల్ ఎంఎల్‌ఏ పట్నం నరేందర్ రెడ్డి తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సీఎం కేసీఆర్ ను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసన సభలోని కేసీఆర్ చాంబర్ లో సీఎం కేసీఆర్ కలిసి నరేందర్ రెడ్డి సీఎం ఆశీర్వచనాలు తీసుకున్నారు. తనను కలిసిన పట్నం నరేందర్ రెడ్డినీ టిఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ నిండు మనసుతో దీవించారు. మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని పట్నంను దీవించారు.



కుటీర నిర్మాణానికి 5 లక్షలు

- హైదరాబాద్ వాసి శాంతమ్మ విరాళం

శ్రీశైలం, జనవరి 19 (మనం న్యూస్): శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న కుటీర నిర్మాణ పథకానికి హైదరాబాద్‌కు చెందిన శాంతమ్మ 5 లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు.

ఆలయంలో శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని పర్యవేక్షులు మధుసూదన్ రెడ్డికి విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. దాతకు శ్రీస్వామి అమ్మవార్ల ప్రసాదాలను శేషవస్త్రాలను బహుకరించారు.



చంద్రబాబుతోనే అభివృద్ధి

- రాత్రిపగలు పనిచేస్తున్నారు: రామ్మోహన్
- వజ్జ ఆత్మీయ సభకు పోటెత్తిన అభిమానం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ నాయుడు
- శిరీషను గెలిపించుకుంటామని వజ్జ భరోసా

శ్రీకాకుళం/పలాస, జనవరి 20 (మనం న్యూస్ బ్యూరో): పలాస కాశీబుగ్గ మాజీ మున్సిపల్ చైర్మన్, టీడీపీ నాయకుడు వజ్జ బాబూరావు ఏర్పాటు చేసిన ఆత్మీయ సభకు పలాస నియోజకవర్గం నలుమూలల నుంచి అభిమానులు పోటెత్తారు. వజ్జ బాబూరావు స్వగృహంలోలో ఆదివారం ఆత్మీయ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎంపీ రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గౌతు శిరీష , పలాస ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ తదితర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ భవితవ్యానికి పెద్ద దిక్కుగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన అన్నారు. రాష్ట్రాభివృద్ధికి రాత్రిపగలు అనే తేడా లేకుండా చంద్రన్న శ్రమిస్తున్నారని, దీనిని ప్రతిపక్ష పార్టీ జీర్ణించుకోలేకపోతుందన్నారు. రాష్ట్ర విభజన తరువాత జరిగిన అన్యాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు శక్తివంచెన లేకుండా కృషి చేసి దేశానికి దశాదిశ నిర్దేశించే స్థాయికి వచ్చారన్నారు. చంద్రబాబు చర్యల వలన కేంద్రంలో గుబులు పుట్టిందని బీజేపీ నేతలు పనికట్టుకుని దుష్ప్రచారంగా భావిస్తున్నారని విమర్శించారు. పలాస నియోజకవర్గంలో తిత్లీ తుఫాన్ అతలాకుతలం చేస్తే ప్రతీ ఇంటికీ పెద్దన్నగా ఉండి బాధితుల పట్ల చంద్రబాబునాయుడు చూపిన ప్రజానీకం తమ హృదయాల్లో హత్తుకుందన్నారు. శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని ఈ జిల్లాకు అందులో పలాస నియోజకవర్గంపై చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ప్రేమాభిమానాలు ఉన్నాయని ఎంపీ అన్నారు. ఈ నియోజకవర్గంలో దేశం పార్టీని మళ్లీ గెలిపిస్తే ఈ ప్రాంత రూపురేఖలు మార్చేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నారన్నారు. వజ్జ బాబూరావు నేతృత్వంలో పలాస నియోజకవర్గం దేశం సైకిల్ మరింత ఊపందుకుందని అందుకు పెద్దనాన్న గౌతు శివాజీ అనుభవం తోడైనందున శిరీష గెలుపు నల్లేరుమీద నడకలా ఉంటుందని కనుక రాబోయే 80 రోజుల్లో ప్రతీ కార్యకర్త పండుగ వాతావరణంగా దేశం పార్టీని గెలిపించేందుకు శక్తివంచెన లేకుండా కృషి చేయాలని కోరారు. పలాస నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు తామెంతో సిద్ధంగా ఉన్నామన్నారు. ఎమ్మెల్యే శివాజీ మాట్లాడుతూ ఆరు పర్యాయాలు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం జీవితాంతం తాను తీర్చుకోలేనిదని కనుక తన బిడ్డను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా హాజరైన ప్రజలు ముక్తకంఠంతో హర్షద్వానాలు చేశారు. సభాధ్యక్షత వహించిన వజ్జ బాబూరావు మాట్లాడుతూ తనను ఆశీర్వదించి గతంలో చైర్మన్‌గా చేశారని ,అదే విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తమ ఆదరాభిమానాలు చూపించారని... ప్రజలు అభిమానం నేటికీ తనపై అదే విధంగా ఉందన్నారు. ఇదే అభిమానంతో ప్రజల కోరిక మేరకు తాను తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు. ఆత్మీయ సభకు ఊహించిన దానికన్నా రెట్టింపుస్థాయిలో వచ్చారని వారందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలాస టీడీపీ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్నచౌదరి, జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష, జిల్లా గ్రంధాలయ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, ఏఎంసి చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీలు నిమ్మాన భైరాగి, దువ్వాడ కృష్ణమూర్తినాయుడులు, మున్సిపల్ వైస్‌చైర్మన్ గొరిటి సూర్యనారాయణ, వజ్రపుకొత్తూరు ఎంపీపీ వసంతకుమారస్వామి, లొడగల కామేశ్వరయాదవ్ తదితరులతో వేలాదిగా అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హోదాకే ప్రాధాన్యం

- కేటీఆర్‌తో చర్చల్లో జగన్ ప్రస్తావన
- టీడీపీ అబద్ధపు ప్రచారం: పార్థసారథి



విజయవాడ, జనవరి 20: టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఫెడరల్ ఫ్రంట్ కోసం చర్చలు జరిపినా.. ఏపీకి ప్రత్యేక హోదా గురించి వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి ప్రాధన్య అంశంగా మాట్లాడారని వైసీపీ అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. టిఆర్ఎస్ నేతలతో కలసి కుట్రలు చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు, టిడిపి నేతలు అబద్ధపు ప్రచారాలు చేశారని విమర్శించారు. కేటిఆర్-వైఎస్ జగన్ చర్చలు జరిపితే అది ఫెడేల్ ఫ్రంట్ అని ఎద్దేవా చేశారని, కలకత్తాలో జరిగింది తోడేళ్ళ ఫ్రంటా అని ప్రశ్నించారు. జగన్ కలుగులో దాక్కున్నారని మంత్రి దేవినేని ఉమ కళ్లులేని కబోదిలా మాట్లాడారని అన్నారు. సంవత్సరం మూడు నెలలపాటు ప్రజాసంకల్పయాత్ర చేసిన జగన్ ప్రజల హృదయాలలో ఉన్నారనే విషయం మరిచిపోయావా అని ప్రశ్నించారు. ''కలకత్తాలో జరిగిన ర్యాలీలో ఆంధ్రప్రదేశ్‌కు జరుగుతున్న అన్యాయం గురించి గాని, ప్రత్యేక హోదా గురించి మాట్లాడలేని దమ్ము ధైర్యం లేని అసమర్థుడు చంద్రబాబు. ఫెడరల్ ఫ్రంట్ అని కేటిఆర్ చర్చలు జరిపితే జగన్ తొలి ప్రాధాన్యంగా ప్రత్యేక హోదా గురించే మాట్లాడారు. వీటిని ప్రజలందరూ అర్థం చేసుకోవాలి. ఎన్నికలు వస్తున్నాయని చంద్రబాబు తంత్రాలు కుతంత్రాలు మొదలు పెట్టారు. వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు చంద్రబాబును ఓడించాలని ఎప్పుడో నిర్ణయించ్చుకున్నారు. జగన్ నవరత్నాలు ప్రకటిస్తే వాటికి మన రాష్ట్ర బడ్జెట్ సరిపోదని మంత్రి యనమల ఎద్దేవా చేశారు. ఇప్పుడు వాటిలోని పెన్షన్స్ పెంపు, డ్వాక్రా మహిళల రుణమాఫి, ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల పెంపు, రైతుబంధు పేరుతో ఇన్‌పుట్ సబ్సిడీలను చంద్రబాబు ఇప్పుడు ప్రకటించారు. వీటిని నవరత్నాలలో నుంచి దొంగిలించి చంద్రబాబు ప్రకటించడం జగన్ విజయం. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసి కనీసం ఐదు వందల కోట్లు కూడా చెల్లించకుండా చికిత్సలు నిలిపివేస్తే ఇప్పుడు ఐదులక్షల పెంపుదల ఎలా ఇస్తారు? డ్వాక్రామహిళలకు స్మార్ట్ ఫోన్లు, పదివేలు అంటూ చంద్రబాబు తాయిలాలు ప్రకటిస్తున్నారు యాదవ కార్పోరేషన్ కోసం వెళ్తే దాని గురించి సరైన హామీ ఇవ్వలేదు. నాయీబ్రాహ్మణులు ఆదుకోమని వెళ్తే వారిని తోకలు కత్తిరిస్తామని అవమానించారు. జగన్ బిసిల అధ్యయన కమిటీ పెట్టి వారికి ఏం కావాలో విస్తృత స్థాయిలో చర్చించారు. త్వరలో బిసి డిక్లరేషన్ ప్రకటిస్తున్నబోతున్న తరుణంలో చంద్రబాబు దొంగప్రేమలు నటిస్తున్నారు. బిసిలకు న్యాయం చేయగలిగేది జగన్ మాత్రమే అని బిసి వర్గాలు నమ్ముతున్నాయి'' అని పార్థసారథి అన్నారు.

బీసీలకు అన్యాయం

- ఏపీపీఎస్సీలో రిక్రూట్ మెంట్ విధానంతో..
- వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి



విజయవాడ, జనవరి 20: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకు ఎన్నో హామీలు ఇచ్చి మోసం చేశారని వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జంగాకృష్ణమూర్తి అన్నారు. అలాగే నిరుద్యోగులను చంద్రబాబు నిలువునా మోసం చేశారని విమర్శించారు. ''20లక్షల కోట్ల పెట్టుబడులు, 40 లక్షల ఉద్యోగాలని చంద్రబాబు చెప్పి మభ్యపుచ్చారు. ఆ పెట్టుబడులు, ఉద్యోగాలు ఏవి అని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని అదికారంలోకి రాకముందు ప్రకటించారు. డిఎస్సీకి సంబంధించి ఒకసారి మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారు. ఆరువేల పోస్టులకు మాత్రమే ఆ నోటిఫికేషన్‌ను పరిమితం చేశారు. అత్యధిక జనాభా ఉన్న బిసిలకు ఏపీపీఎస్సీలో రిక్రూట్ మెంట్ విధానంలో అన్యాయం జరుగుతోంది. ప్రస్తుత ఏపీపీఎస్సీ ఛైర్మన్ బిసిలకు అన్యాయం జరిగే విధంగా ఉన్న నిబందనలు అమలు చేస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఆ విషయం స్పష్టమైంది. ఇది రాజ్యాంగవిరుద్ధమైన విషయం. బడుగు బలహీన వర్గాలపై వివక్ష చూపే విధంగా పరీక్షల నిర్వహణ చేస్తున్నారు. దీనిపై పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిసిలకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఈ అంశంపై లేఖ రాసింది. అయినా ప్రధాన కార్యదర్శిని కూడా లెక్కచేయని పరిస్థితులలో ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఉన్నారు. తప్పనిసరిగా ఈ అంశంపై పునఃపరిశీలన జరగాలి. ఇటీవల మెడికల్ సీట్ల భర్తీలో కూడా అన్యాయం జరిగితే దానిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసింది'' అని జంగా కృష్ణమూర్తి అన్నారు.

మోదీకి భయం

- కోల్‌కతా ర్యాలీలో 22 పార్టీల నేతలు
- ర్యాలీ చూసి ప్రధాని బెంబేలు: యనమల



అమరావతి, జనవరి 20: కోల్‌కత్తాలో యునైటెడ్ ఇండియా ర్యాలీ చూసి ప్రధాని నరేంద్ర మోదీ భయపడుతున్నారని మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. 22 పార్టీల నేతలను ఒకే వేదికపై చూసి 'సిల్వసా'లో చేసిన వ్యాఖ్యలు మోదీ భయానికి నిదర్శనమన్నారు. దోపిడీదార్లంతా ఒక్కటయ్యారని మోదీ అనడం దివాలాకోరుతనమని విమర్శకించారు. ''రాఫెల్ కన్నా పెద్ద దోపిడి ఏం ఉంది..? రూ.43వేల కోట్ల దోపిడి మోదీ ఘనత కాదా..? వేల కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టడం వెనుక ఉందెవరు..? నీరవ్ మోది, చోక్సీ, సండేసరా వేల కోట్లు ఎగ్గొట్టారు. మోసగాళ్ల పరారీ వెనుక హస్తం ఎవరిది..? అరుణ్ జైట్లీకి చెప్పే వెళ్లానని మాల్యా పేర్కొనలేదా..? దోపిడీదార్ల గురించి మోది మాట్లాడటం హాస్యాస్పదం. తోడుదొంగలంతా బీజేపీలోనే ఉన్నారు. రాఫెల్‌పై సుప్రీం కోర్టును కూడా తప్పుదోవ పట్టించారు. రాఫెల్ విమానాల ధరలు 41% అధికంగా నిర్ణయించారు. 14% మాత్రమే ఎక్కువ ధర పెట్టామని అన్నా నమ్మే పరిస్థితి లేదు. విమానాల ధరలు పెంచినట్లుగా ఒప్పుకున్నారు. ప్రజలకు సంజాయిషి ఇవ్వాల్సిన దుస్థితికి మోది చేరారు. పతనం అంచున బిజెపి ప్రభుత్వం ఉంది. అందుకే అసహనం నరేంద్ర మోదిలో కనిపిస్తోంది. పెద్దనోట్ల రద్దును కుంభకోణంగా మార్చింది బిజెపినే. బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పోగొట్టారు. మోది దోపిడి పాలనకు వ్యతిరేకంగానే కోల్‌కత్తా ర్యాలీ. దేశంలో మోదిపై వ్యతిరేకతకు కోల్ కత్తా ర్యాలీ అద్దంపట్టింది. లోక్ పాల్ బిల్లులో 5ఏళ్ల జాప్యం మోది దోపిడి పాలనకు నిదర్శనం. అన్నాహజారే 32 లేఖలు బుట్టదాఖలు చేసింది మోది కాదా..? జనవరి 30న హజారే దీక్షకు దిగడం మోది వైఫల్యం కాదా..? దాడులతో అన్నివర్గాల ప్రజల్లో అభద్రతను మోది పెంచారు. రాబోయే ఎన్నికల్లో దేశంలో ప్రజాస్వామ్యానికి, మోది నియంతృత్వానికి పోటి. ఏది కావాలో ప్రజలే నిర్ణయిస్తారు. రాష్ట్రంలో చంద్రబాబు నీతివంతమైన పాలనకు, జగన్ అవినీతి కుంభకోణాలకు మధ్య పోటి. ఈ ఎన్నికల్లో అంతిమ విజయం ధర్మానిదే'' అని యనమల అన్నారు.

అమరావతిలో భారీ ర్యాలీ

- కోలకతాలో ర్యాలీ విజయవంతం: ఉమా

విజయవాడ, జనవరి 20: కోల్‌కతాలో విపక్షాలు నిర్వహించిన భారీ ర్యాలీ విజయవంతమైందని, తరువాత ర్యాలీ అమరావతిలో జరుగుతుందని మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు తెలిపారు. బీజేపీ వ్యతిరేక పక్షాలన్నీ ఒకే వేదిక పైకి వచ్చాయన్నారు. కోల్‌కతా ర్యాలీకి కేసీఆర్, జగన్ ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. పాలమూరు, రంగారెడ్డి ఎందుకు నిర్మిస్తున్నారో కేసీఆర్‌ను ప్రశ్నించాలన్నారు. కాగా రాష్ట్ర జలవనరుల శాఖకు స్కిల్ డెవలప్‌మెంట్ కేటగిరి కింద గ్లోబల్ ప్లాటినం అవార్డు వచ్చిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అడ్డగోలుగా ప్రాజెక్టులు నిర్మిస్తోందని ఆరోపించారు.







నయన మనోహరం


- కృష్ణా తీరంలో గోవింద నామస్మరణ
- పున్నమీఘాట్‌లో శ్రీవారి నిత్యోత్సవాలు
- కన్నుల పండువగా సాగిన శ్రీదేవి.. భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి కళ్యాణం
- తిరుమల తరహాలో ప్రత్యేక పూజాధికాలు

విజయవాడ, జనవరి 20: రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కాంక్షిస్తూ శ్రీ లక్ష్మీ శ్రీనివాసా వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో కృష్ణా తీరంలోని పున్నమీఘాట్‌లో సర్వకార్య సిద్ధి మహాశాంతి హోమ సహిత శ్రీవారి నిత్యోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తుల గోవిందనామ స్మరణ నడుమ తెల్లవారు జామున సుప్రభాత సేవతో పాటుగా పూజాధికాలను అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తకంగా నిర్వహించారు. అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామ స్మరణ నడుమ వైఖానస ఆగమయోక్తంగా కైంకర్యాలను నిర్వహించారు. తిరుమల తరహాలో నిర్మించిన నమూనా ఆలయంలో నిలువెత్తు స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. మాఢవీధుల్లో భక్తులకు అన్ని వసతులును కల్పించారు. నిత్యోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం కార్యక్రమంలో ఎటువంటి రుసుము లేకుండా తొలి రోజున 600 జంటలను భాగస్వామ్యం చేశారు. కళ్యాణం, ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు కట్టెపొంగలి, దద్ధోజనం, లడ్డూ, వడ, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పది వేల మంది భక్తులకు అన్నసంతర్పణ గావించారు. ఈ సందరేంగా శ్రీలక్ష్మీ శ్రీనివాసా వాసవి సేవా సమితి అధ్యక్షులు దూపుగుంట్ల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు గరిమెళ్ళ నానయ్య చౌదరి (నాని) మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ శ్రీనివాసా వాసవి సేవా సమితి 13వ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఏడాది పున్నమీఘాట్‌లో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ నెల 27వ తేదీ వరకు జరిగే నిత్యోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు సూర్యోదయానికి పూర్వం సుప్రభాత సేవ మొదలు రాత్రి ఏకాంత సేవ వరకు తిరుమలలో కొలువైన అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీవేంకటేశ్వర స్వామివారికి జరిగే తరహాలో భక్తులను భాగస్వామ్యం చేస్తూ ఇక్కడ కూడా అన్ని పూజాధికాలు, ఆర్జిత సేవలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతిరోజూ సాయంత్రం వేళల్లో ఆధ్యాత్మిక రంగంలో పేరుగాంచిన ప్రముఖుల ప్రవచనాలు ఉంటాయన్నారు. స్వామివారి ఊంజల్ సేవను నిర్వహిస్తామన్నారు. శ్రీ లక్ష్మీ శ్రీనివాసా వాసవి సేవా సమితి ప్రధాన కార్యదర్శి మామిడి లక్ష్మీ వెంకట కృష్ణారావు, గౌరవాధ్యక్షురాలు మానేపల్లి లక్ష్మీకుమారి, కోశాధికారి ఉదయగిరి శ్రీనివాసులు, పలువురు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





ఎన్నికల సమరానికి బాబు సై



అస్త్రశస్త్రాలను సిద్ధం చేస్తున్న టీడీపీ అధినేత?

- కడప జిల్లాపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి

ఒంగోలు, జనవరి 20 (మనం న్యూస్ బ్యూరో): ఎంతో కీలకమైన అసెంబ్లీ ఎన్నికలకు టీడీపీ అస్త్రాలు సిద్ధం చేసే పనిలో పడింది. టీడీపీ అధినేత చంద్రబాబు తన వ్యూహాలకు పదునుపెడుతూనే పార్టీ బలహీనంగా ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టిసారించారు. కొన్ని నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలపై వ్యతిరేకత తీవ్రంగా ఉందనే నివేదికలు ఇప్పటికే ఆయనకు చేరాయి. దీంతో ఈసారి అభ్యర్థుల ను మారుస్తారనే టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీలో వేరే వారికి ఆ సీటు ఇస్తే.. విభేదాలు భగ్గుమంటాయనే ఆలోచనతో ఉన్న ఆయన.. పరేషన్ ఆకర్ష్‌కు తెరతీశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులతో పాటు ఏ పార్టీకీ అను కూలంగా వ్యవహరించకుండా ఉన్న నేతలపై దృష్టిసారించారు. ఆయా వర్గాల్లో వీరికి ఇంకా పలుకుబడి ఉండటం సానుకూల అంశంగా మారింది. వీరిని సైకిలెక్కించాలనే ఆలోచనలో చంద్రబాబు ఉన్నారట. కొందరిని చేర్చుకోవడంలో విజయం సాధించిన బాబు.. ఇప్పుడు మిగిలిన వారిని కూడా ఇదే బాటలో నడిపించే ప్రణాళికలు రచిస్తున్నారు.

జగన్ సొంత జిల్లాలో.

తొలుత ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లాపైనే చంద్రబాబు దృష్టిసారించారు. ప్రస్తుతం వైఎస్ ఫ్యామిలీకి కంచుకోటగా ఉన్న కడప లోక్‌సభ నియోజకవర్గంలో.. టీడీపీ జెండా రెపరెపలాడించాలనే నిశ్చయంతో ఉన్నారు. ఈ జిల్లాలో వైఎస్ ఫ్యామిలీకి బద్ధ విరోధి అయిన డీఎల్ రవీంద్రారెడ్డిని.. టీడీపీ నుంచి బరిలోకిదించాలని యోచిస్తున్నారు. ఇందుకు సంబంధించి చర్చలు కూడా ప్రారంభమయ్యాయని తెలుస్తోంది. ఆయనకు పార్టీ నుంచి సరైన హామీ దక్కలేదట. దీంతో పాటు ఆయన చేరికకు మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్ అడ్డుపడుతున్నారని పార్టీ వర్గాల సమాచారం. ఇక అనంతపురం జిల్లాలో శింగనమల ఎమ్మెల్యేపై వ్యతిరేకత ఉందని నివేదికల్లో తేలడంతో.. మాజీ మంత్రి శైలజానాథ్ ను పార్టీలో చేర్చుకుని ఇక్కడి నుంచి పోటీ చేయించాలనే వ్యూహంతో ఉన్నారనేది పార్టీ వర్గాల సమాచారం. దళిత నేత కావడం, ఆయా వర్గాల్లో కొంత సానుకూలత ఉండటం కూడా ఆయనకు కలిసొస్తోంది.

పచ్చజెండా ఊపి...

ప్రకాశం జిల్లా కనిగిరి ఎమ్మెల్యే కదిరి బాబూరావుపై వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. మాజీ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డిని సైకిలెక్కించాలని యోచిస్తున్నారు. ఆయన చేరికకు చంద్రబాబు కూడా పచ్చజెండా ఊపేశారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఉత్తరాంధ్రలోనూ ఆకర్ష్ జాబితాలో చాలా మందే ఉన్నారని తెలుస్తోంది. ముందుగా విశాఖలో టీడీపీని వీడిన.. దాడి వీరభద్రరావును మళ్లీ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు సమాచారం. ఆయనతో పాటు సబ్బంహరి, కొణతాల రామకృష్ణ.. కూడా ఉన్నారట. వీరిలో ఒకరిని పార్టీలో చేర్చుకుని అనకాపల్లి ఎంపీగా బరిలోకి దించాలనేది చంద్రబాబు వ్యూహంగా కనిపిస్తోంది. ప్రస్తుత ఎంపీ అవంతి శ్రీనివాసుని భీమిలి లేదా ఇతర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చే యోచనలో ఉన్నారట. మారిన సమీకరణలను బట్టి.. సబ్బంహరికి విశాఖ నార్త్ అసెంబ్లీ సీటు ఖాయంగా ఇస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. వీరితో పాటు మరికొందరు నేతలపైనా చంద్రబాబు ఫోకస్ పెట్టారని వివరిస్తున్నారు.

టీడీపీలోకి అలీ?

- మరోసారి చంద్రబాబుతో భేటీ
- గుంటూరు నుంచి పోటీకి ఆసక్తి

అమరావతి, జనవరి 20: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సినీ నటుడు అలీ మరోసారి కలిశారు. ఆదివారం సుమారు 15 నిమిషాల పాటు చంద్రబాబుతో అలీ మంతనాలు జరిపారు. తెలుగుదేశం పార్టీలో అలీ చేరతాని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. గుంటూరు నుంచి అలీ టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. కాగా ప్రముఖ హాస్యనటుడు నటుడు అలీ... ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ నుంచి ఆయన పోటీ చేస్తున్నారనే విషయంపై చర్చోపచర్చలు సాగుతూనే ఉన్నాయి. తాజాగా ఏపీ సీఎం చంద్రబాబుని అలీ కలవడంతో.. ఈ భేటీ మరోసారి ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా భేటీతో టీడీపీలోకి అలీ చేరడం ఖాయం అనే ప్రచారం ఆ పార్టీ శ్రేణుల్లో జోరుగా జరుగుతోంది. అలీ గతంలో ప్రతిపక్షనేత, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌లతో కూడా భేటీ అయ్యారు. అప్పుడే ఇదే రకమైన ప్రచారం జరిగింది. ఏ పార్టీలో చేరినా.. గుంటూరు నుంచి పోటీ చేయడానికి ఆయన ఇష్టపడుతున్నారని.. మంత్రి పదవి ఆశిస్తున్నారని సమాచారం. అయితే ఇప్పటి వరకు అలీ తన అభిప్రాయాన్ని ఎక్కడా వెల్లడించలేదు.

టీడీపీలోకి కృష్ణ సోదరుడు

వచ్చే నెలలో చేరనున్న ఆదిశేషగిరిరావు

అమరావతి, జనవరి 20: సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ సోదరుడు ఆదిశేషగిరిరావు టీడీపీలో చేరనున్నారు. ఫిబ్రవరి 7 లేదా 8 తేదీల్లో ఆయన ఆ పార్టీలో చేరనున్నారని సమాచారం. వైసీపీలో క్రియాశీల సభ్యుడిగా ఉన్న ఆయన ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. కృష్ణ అభిమాన సంఘాలతో సన్నిహిత సంబంధాలున్న ఆయన వారితో సంప్రదించిన తర్వాత టీడీపీలో చేరాలని నిర్ణయించారు.

కుటీర నిర్మాణానికి 5 లక్షలు

- హైదరాబాద్ వాసి శాంతమ్మ విరాళం

శ్రీశైలం, జనవరి 19 (మనం న్యూస్): శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న కుటీర నిర్మాణ పథకానికి హైదరాబాద్‌కు చెందిన శాంతమ్మ 5 లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు.

ఆలయంలో శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని పర్యవేక్షకులు మధుసూదన్ రెడ్డికి విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. దాతకు శ్రీస్వామి అమ్మవార్ల ప్రసాదాలను శేషవస్త్రాలను బహుకరించారు.



చంద్రబాబుతోనే అభివృద్ధి


- రాత్రిపగలు పనిచేస్తున్నారు: రామ్మోహన్
- వజ్జ ఆత్మీయ సభకు పోటెత్తిన అభిమానం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ నాయుడు
- శిరీషను గెలిపించుకుంటామని వజ్జ భరోసా



శ్రీకాకుళం/పలాస, జనవరి 20 (మనం న్యూస్ బ్యూరో): పలాస కాశీబుగ్గ మాజీ మున్సిపల్ చైర్మన్, టీడీపీ నాయకుడు వజ్జ బాబూరావు ఏర్పాటు చేసిన ఆత్మీయ సభకు పలాస నియోజకవర్గం నలుమూలల నుంచి అభిమానులు పోటెత్తారు. వజ్జ బాబూరావు స్వగృహంలో ఆదివారం ఆత్మీయ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిధిగా ఎంపీ రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గౌతు శిరీష , పలాస ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ తదితర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ భవితవ్యానికి పెద్ద దిక్కుగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన అన్నారు. రాష్ట్రాభివృద్ధికి రాత్రిపగలు అనే తేడా లేకుండా చంద్రన్న శ్రమిస్తున్నారని, దీనిని ప్రతిపక్ష పార్టీ జీర్ణించుకోలేకపోతుందన్నారు. రాష్ట్ర విభజన తరువాత జరిగిన అన్యాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు శక్తివంచెన లేకుండా కృషి చేసి దేశానికి దశాదిశ నిర్దేశించే స్థాయికి వచ్చారన్నారు. చంద్రబాబు చర్యల వలన కేంద్రంలో గుబులు పుట్టిందని బీజేపీ నేతలు పనికట్టుకుని దుష్ప్రచారంగా భావిస్తున్నారని విమర్శించారు. పలాస నియోజకవర్గంలో తిత్లీ తుఫాన్ అతలాకుతలం చేస్తే ప్రతీ ఇంటికీ పెద్దన్నగా ఉండి బాధితుల పట్ల చంద్రబాబునాయుడు చూపిన ప్రజానీకం తమ హృదయాల్లో హత్తుకుందన్నారు. శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని ఈ జిల్లాకు అందులో పలాస నియోజకవర్గంపై చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ప్రేమాభిమానాలు ఉన్నాయని ఎంపీ అన్నారు. ఈ నియోజకవర్గంలో దేశం పార్టీని మళ్లీ గెలిపిస్తే ఈ ప్రాంత రూపురేఖలు మార్చేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నారన్నారు. వజ్జ బాబూరావు నేతృత్వంలో పలాస నియోజకవర్గం దేశం సైకిల్ మరింత ఊపందుకుందని అందుకు పెద్దనాన్న గౌతు శివాజీ అనుభవం తోడైనందున శిరీష గెలుపు నల్లేరుమీద నడకలా ఉంటుందని కనుక రాబోయే 80 రోజుల్లో ప్రతీ కార్యకర్త పండుగ వాతావరణంగా దేశం పార్టీని గెలిపించేందుకు శక్తివంచెన లేకుండా కృషి చేయాలని కోరారు. పలాస నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు తామెంతో సిద్ధంగా ఉన్నామన్నారు. ఎమ్మెల్యే శివాజీ మాట్లాడుతూ ఆరు పర్యాయాలు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం జీవితాంతం తాను తీర్చుకోలేనిదని కనుక తన బిడ్డను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా హాజరైన ప్రజలు ముక్తకంఠంతో హర్షధ్వానాలు చేశారు. సభాధ్యక్షత వహించిన వజ్జ బాబూరావు మాట్లాడుతూ తనను ఆశీర్వదించి గతంలో చైర్మన్‌గా చేశారని ,అదే విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తమ ఆదరాభిమానాలు చూపించారని... ప్రజలు అభిమానం నేటికీ తనపై అదే విధంగా ఉందన్నారు. ఇదే అభిమానంతో ప్రజల కోరిక మేరకు తాను తెలుగుదేశం పార్టీలో చేరాననన్నారు. ఆత్మీయ సభకు ఊహించిన దానికన్నా రెట్టింపుస్థాయిలో వచ్చారని వారందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలాస టీడీపీ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్నచౌదరి, జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష, జిల్లా గ్రంధాలయ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, ఏఎంసి చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీలు నిమ్మాన భైరాగి, దువ్వాడ కృష్ణమూర్తినాయుడులు, మున్సిపల్ వైస్‌చైర్మన్ గౌరిటి సూర్యనారాయణ, వజ్రపుకొత్తూరు ఎంపీపీ వసంతకుమారస్వామి, లొడగల కామేశ్వరయాదవ్ తదితరులతో వేలాదిగా అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హోదాకే ప్రాధాన్యం


- కేటీఆర్‌తో చర్చల్లో జగన్ ప్రస్తావన
- టీడీపీ అబద్ధపు ప్రచారం: పార్థసారథి



విజయవాడ, జనవరి 20: టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఫెడరల్ ఫ్రంట్ కోసం చర్చలు జరిపినా.. ఏపీకి ప్రత్యేక హోదా గురించి వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి ప్రాధన్య అంశంగా మాట్లాడారని వైసీపీ అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. టిఆర్ఎస్ నేతలతో కలసి కుట్రలు చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు, టిడిపి నేతలు అబద్ధపు ప్రచారాలు చేశారని విమర్శించారు. కేటిఆర్-వైఎస్ జగన్ చర్చలు జరిపితే అది ఫిడేల్ ఫ్రంట్ అని ఎద్దేవా చేశారని, కలకత్తాలో జరిగింది తోడేళ్ళ ఫ్రంటా అని ప్రశ్నించారు. జగన్ కలుగులో దాక్కున్నారని మంత్రి దేవినేని ఉమ కళ్లులేని కబోదిలా మాట్లాడారని అన్నారు. సంవత్సరం మూడు నెలలపాటు ప్రజాసంకల్పయాత్ర చేసిన జగన్ ప్రజల హృదయాలలో ఉన్నారనే విషయం మరిచిపోయావా అని ప్రశ్నించారు. ''కలకత్తాలో జరిగిన ర్యాలీలో ఆంధ్రప్రదేశ్‌కు జరుగుతున్న అన్యాయం గురించి గాని, ప్రత్యేక హోదా గురించి మాట్లాడలేని దమ్ము ధైర్యం లేని అసమర్థుడు చంద్రబాబు. ఫెడరల్ ఫ్రంట్ అని కేటిఆర్ చర్చలు జరిపితే జగన్ తొలి ప్రాధాన్యంగా ప్రత్యేక హోదా గురించే మాట్లాడారు. వీటిని ప్రజలందరూ అర్ధం చేసుకోవాలి. ఎన్నికలు వస్తున్నాయని చంద్రబాబు తంత్రాలు కుతంత్రాలు మొదలు పెట్టారు. వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు చంద్రబాబును ఓడించాలని ఎప్పుడో నిర్ణయించ్నుకున్నారు. జగన్ నవరత్నాలు ప్రకటిస్తే వాటికి మన రాష్ట్ర బడ్జెట్ సరిపోదని మంత్రి యనమల ఎద్దేవా చేశారు. ఇప్పుడు వాటిలోని పెన్షన్స్ పెంపు, డ్వాక్రా మహిళల రుణమాఫి, ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల పెంపు, రైతుబంధు పేరుతో ఇన్‌పుట్ సబ్సిడీలను చంద్రబాబు ఇప్పుడు ప్రకటించారు. వీటిని నవరత్నాలలో నుంచి దొంగిలించి చంద్రబాబు ప్రకటించడం జగన్ విజయం. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసి కనీసం ఐదు వందల కోట్లు కూడా చెల్లించకుండా చికిత్సలు నిలిపివేస్తే ఇప్పుడు ఐదులక్షల పెంపుదల ఎలా ఇస్తారు? డ్వాక్రామహిళలకు స్మార్ట్ ఫోన్లు, పదివేలు అంటూ చంద్రబాబు తాయిలాలు ప్రకటిస్తున్నారు యాదవ కార్పోరేషన్ కోసం వెళ్తే దాని గురించి సరైన హామీ ఇవ్వలేదు. నాయీబ్రాహ్మణులు ఆదుకోమని వెళ్తే వారిని తోకలు కత్తిరిస్తామని అవమానించారు. జగన్ బిసిల అధ్యయన కమిటీ పెట్టి వారికి ఏం కావాలో విస్తృత స్ధాయిలో చర్చించారు. త్వరలో బిసి డిక్లరేషన్ ప్రకటిస్తున్నబోతున్న తరుణంలో చంద్రబాబు దొంగప్రేమలు నటిస్తున్నారు. బిసిలకు న్యాయం చేయగలిగేది జగన్ మాత్రమే అని బిసి వర్గాలు నమ్ముతున్నాయి'' అని పార్థసారథి అన్నారు.

బీసీలకు అన్యాయం


- ఏపీపీఎస్సీలో రిక్రూట్ మెంట్ విధానంతో..
- వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి



విజయవాడ, జనవరి 20: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకు ఎన్నో హామీలు ఇచ్చి మోసం చేశారని వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జంగాకృష్ణమూర్తి అన్నారు. అలాగే నిరుద్యోగులను చంద్రబాబు నిలువునా మోసం చేశారని విమర్శించారు. ''20లక్షల కోట్ల పెట్టుబడులు, 40 లక్షల ఉద్యోగాలని చంద్రబాబు చెప్పి మభ్యపుచ్చారు. ఆ పెట్టుబడులు, ఉద్యోగాలు ఏవి అని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని అదికారంలోకి రాకముందు ప్రకటించారు. డిఎస్సీకి సంబంధించి ఒకసారి మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారు. ఆరువేల పోస్టులకు మాత్రమే ఆ నోటిఫికేషన్‌ను పరిమితం చేశారు. అత్యధిక జనాభా ఉన్న బిసిలకు ఏపీపీఎస్సీలో రిక్రూట్ మెంట్ విధానంలో అన్యాయం జరుగుతోంది. ప్రస్తుత ఏపీపీఎస్సీ చైర్మన్ బిసిలకు అన్యాయం జరిగే విధంగా ఉన్న నిబందనలు అమలు చేస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఆ విషయం స్పష్టమైంది. ఇది రాజ్యాంగవిరుద్ధమైన విషయం. బడుగు బలహీన వర్గాలపై వివక్ష చూపే విధంగా పరీక్షల నిర్వహణ చేస్తున్నారు. దీనిపై పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిసిలకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఈ అంశంపై లేఖ రాసింది. అయినా ప్రధాన కార్యదర్శిని కూడా లెక్కచేయని పరిస్దితులలో ఏపీపీఎస్సీ చైర్మన్ ఉన్నారు. తప్పనిసరిగా ఈ అంశంపై పునఃపరిశీలన జరగాలి. ఇటీవల మెడికల్ సీట్ల భర్తీలో కూడా అన్యాయం జరిగితే దానిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసింది'' అని జంగా కృష్ణమూర్తి అన్నారు.

మోదీకి భయం

- కోల్‌కతా ర్యాలీలో 22 పార్టీల నేతలు
- ర్యాలీ చూసి ప్రధాని బెంబేలు: యనమల



అమరావతి, జనవరి 20: కోల్‌కత్తాలో యునైటెడ్ ఇండియా ర్యాలీ చూసి ప్రధాని నరేంద్ర మోదీ భయపడుతున్నారని మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. 22 పార్టీల నేతలను ఒకే వేదికపై చూసి 'సిల్వాసా'లో చేసిన వ్యాఖ్యలు మోదీ భయానికి నిదర్శనమన్నారు. దోపిడీదార్లంతా ఒక్కటయ్యారని మోదీ అనడం దివాలాకోరుతనమని విమర్శకించారు. ''రాఫెల్ కన్నా పెద్ద దోపిడి ఏం ఉంది..? రూ.43వేల కోట్ల దోపిడి మోదీ ఘనత కాదా..? వేల కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టడం వెనుక ఉందెవరు..? నీరవ్ మోది, చోక్సీ, సండేసరా వేల కోట్లు ఎగ్గొట్టారు. మోసగాళ్ల పరారీ వెనుక హస్తం ఎవరిది..? అరుణ్ జైట్లీకి చెప్పే వెళ్లానని మాల్యా పేర్కొనలేదా..? దోపిడీదార్ల గురించి మోది మాట్లాడటం హాస్యాస్పదం. తోడుదొంగలంతా బీజేపీలోనే ఉన్నారు. రాఫెల్‌పై సుప్రీం కోర్టును కూడా తప్పుదోవ పట్టించారు. రాఫెల్ విమానాల ధరలు 41% అధికంగా నిర్ణయించారు. 14% మాత్రమే ఎక్కువ ధర పెట్టామని అన్నా నమ్మే పరిస్థితి లేదు. విమానాల ధరలు పెంచినట్లుగా ఒప్పుకున్నారు. ప్రజలకు సంజాయిషి ఇవ్వాల్సిన దుస్థితికి మోది చేరారు. పతనం అంచున బిజెపి ప్రభుత్వం ఉంది. అందుకే అసహనం నరేంద్ర మోదిలో కనిపిస్తోంది. పెద్దనోట్ల రద్దును కుంభకోణంగా మార్చింది బిజెపినే. బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పోగొట్టారు. మోది దోపిడి పాలనకు వ్యతిరేకంగానే కోల్‌కత్తా ర్యాలీ. దేశంలో మోదిపై వ్యతిరేకతకు కోల్ కత్తా ర్యాలీ అద్దంపట్టింది. లోక్ పాల్ బిల్లులో 5ఏళ్ల జాప్యం మోది దోపిడి పాలనకు నిదర్శనం. అన్నాహజారే 32 లేఖలు బుట్టదాఖలు చేసింది మోది కాదా..? జనవరి 30న హజారే దీక్షకు దిగడం మోది వైఫల్యం కాదా..? దాడులతో అన్నివర్గాల ప్రజల్లో అభద్రతను మోది పెంచారు. రాబోయే ఎన్నికల్లో దేశంలో ప్రజాస్వామ్యానికి, మోది నియంతృత్వానికి పోటి. ఏది కావాలో ప్రజలే నిర్ణయిస్తారు. రాష్ట్రంలో చంద్రబాబు నీతివంతమైన పాలనకు, జగన్ అవినీతి కుంభకోణాలకు మధ్య పోటి. ఈ ఎన్నికల్లో అంతిమ విజయం ధర్మానిదే'' అని యనమల అన్నారు.

అమరావతిలో భారీ ర్యాలీ

- కోలకతాలో ర్యాలీ విజయవంతం: ఉమా



విజయవాడ, జనవరి 20: కోల్‌కతాలో విపక్షాలు నిర్వహించిన భారీ ర్యాలీ విజయవంతమైందని, తరువాత ర్యాలీ అమరావతిలో జరుగుతుందని మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు తెలిపారు. బీజేపీ వ్యతిరేక పక్షాలన్నీ ఒకే వేదిక పైకి వచ్చాయన్నారు. కోల్‌కతా ర్యాలీకి కేసీఆర్, జగన్ ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. పాలమూరు, రంగారెడ్డి ఎందుకు నిర్మిస్తున్నారో కేసీఆర్‌ను ప్రశ్నించాలన్నారు. కాగా రాష్ట్ర జలవనరుల శాఖకు స్కిల్ డెవలప్‌మెంట్ కేటగిరి కింద గ్లోబల్ ప్లాటినం అవార్డు వచ్చిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అడ్డగోలుగా ప్రాజెక్టులు నిర్మిస్తోందని ఆరోపించారు.



ఇద్దరు పీఎన్‌బీ డైరెక్టర్లపై వేటు

ముంబై: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను నీరవ్ మోదీ రూ.13వేల కోట్లకు మోసం చేసిన కేసులో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బ్యాంక్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సంజీవ్ శరణ్, కె.వీర బ్రహ్మాజీరావుపై విధుల నుంచి తొలగించింది. ఈ చర్యను ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్వాగతించింది. ఆ సంఘ జనరల్ సెక్రటరీ సీహెచ్ వెంకటాచలం మాట్లాడుతూ 'మేము కేంద్ర ప్రభుత్వ చర్యను స్వాగతిస్తున్నాం. అత్యున్నత నిర్వహణ బృందానికి తెలియకుండా ఇంత భారీ స్థాయిలో మోసం జరగడానికి అవకాశం లేదు. ప్రభుత్వం కూడా వారి వాదనలు విన్న తర్వాతే ఈ నిర్ణయం తీసుకొంది' అని పేర్కొన్నారు.



ఇదే తొలిసారి..

నేషనల్ బ్యాంక్స్ స్కీం 1970 కింద ఒక జాతీయ బ్యాంక్‌కు చెందిన ఇద్దరు డైరెక్టర్లను తొలగించడం ఇదే తొలిసారి. 2018 జులైలో శరణ్, బ్రహ్మాజీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బ్రాడీ హౌస్ బ్రాంచ్‌లో స్విఫ్ట్ వ్యవస్థను దుర్వినియోగం చేయడంపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరించాలని నోటీస్‌లో పేర్కొంది. వారి వివరణలు పరిశీలించాక బ్యాంక్ బోర్డు అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని వారిని తొలగించింది.

1.13 లక్షల కోట్లు

ఇది అమ్ముడుపోని అపార్ట్‌మెంట్ల విలువ

- సంక్షోభం దిశగా నిర్మాణ రంగం

న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా నిర్మాణరంగం సంక్షోభ దిశలో పయనిస్తోందా! తాజా గణాంకాలు ఇదే అనుమానాన్ని కలిగిస్తున్నాయి. దేశంలోని అతి పెద్ద 27 రియల్ ఎస్టేట్ కంపెనీల వద్ద 2018 మార్చి నాటికి 93, 385 కోట్ల రూపాయల విలువైన అమ్ముడుకాని అపార్ట్‌మెంట్లు ఉండగా, సెప్టెంబర్ నాటికి అవి 1,13,000 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. అంటే, ఆరు నెల కాలంలోనే అమ్ముడుపోని అపార్ట్‌మెంట్లు,ఇతర నిర్మాణాలు 21 శాతం మేర పెరిగాయి. ఈ దశాబ్దకాలంలో అమ్మకాలు జరగకుండా ఇంత పెద్దమొత్తంలో



నిలిచిపోవడం ఇదే మొదటిసారి. భారీ మొత్తం వెచ్చించి చేపట్టిన నిర్మాణాలు ఇలా నిరుపయోగంగా మారడం ఇప్పుడు ఆందోళనకరంగా మారింది. మన దేశంలో సగటున ఒక సంవత్సరానికి 40,000 కోట్ల మేరకు అమ్మకాలు జరుగుతున్నాయన్నది ఒక నిర్ధారణ. దీనిని ప్రమాణికంగా తీసుకుంటే ప్రస్తుత నిర్మాణాలన్నీ అమ్ముడుపోవాలంటే కనీసం మూడు సంవత్సరాల సమయం పడుతుంది. 2014 లో రూ. 46వేల కోట్లు మేర అమ్మకాలు జరిగాయి. అప్పటి నుంచే క్రమంగా తగ్గుతూ ప్రస్తుతం రు.40,000 కోట్లకు చేరింది. అయితే, ఇది అత్యున్నత స్థాయిలో ఉన్న 27 కంపెనీలకు సంబంధించిన సమాచారంమాత్రమే! చిన్న కంపెనీలు, వ్యక్తులు చేసే వ్యాపారాన్నీ కూడా పరిగణలోకి తీసుకుంటే అమ్ముడుపోని ఆస్తుల విలువ ఇంతకు రెండింతలుండే అవకాశముందన్నది అంచనా! ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున భవన నిర్మాణరంగం ఉపాధి కల్పిస్తున్న విషయం తెలిసిందే. లక్షలాది మంది కార్మికులు దీని మీద ఆధారపడి బతుకుతున్నారు. బ్యాంకులు, ఫైనాన్సు కంపెనీలు ఈ రంగానికి లక్షల కోట్లరూపాయలను రుణంగా సమకూరుస్తున్నాయి. ఇటువంటి కీలకపాత్ర పోషిస్తున రియల్‌ఎస్టేట్ రంగంలో అమ్మకాలు సంవత్సరాల తరబడి నిలిచిపోవడమంటే దేశ ఆర్థిక వ్యవస్థపై కలిగే ప్రతికూల ప్రభావాన్ని ఊహించవచ్చు. అమ్మకాలు నిలిచిపోతే అప్పులిచ్చిన ఫైనాన్స్ కంపెనీలకు, బ్యాంకులకు బిల్డర్లు అప్పుతీర్చగలిగే పరిస్థితి ఉండదు. ఒకపక్క అమ్మకాలు ఏటా 3.2 శాతం లెక్కన తగ్గుతుంటే ఇంకోవైపు అమ్ముడుపోని నిర్మాణాల విలువ ఏటా 8.2 శాతం లెక్కన పెరిగిపోతోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే అటు అప్పులిచ్చిన ఫైనాన్స్ కంపెనీలు, ఇటు బిల్డర్లు చేతులెత్తేసే పరిస్థితి



వస్తుంది. ఇప్పటికే ఆ ప్రమాదం పొంచి ఉంది. నిర్మాణరంగానికి అప్పులిచ్చే ఫైనాన్స్ సంస్థలలో ముందున్న ఐఎల్‌అండ్‌ఎఫ్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజింగ అండ్ ఫైనాన్సియల్ సర్వీసెస్) ప్రస్తుతం 91 వేల కోట్ల రూపాయల అప్పుల్లో మునిగిఉంది. దీనిని అనుసరించి మిగిలిన ఫైనాన్స్ కంపెనీలు చేతులెత్తేసే పరిస్థితి వస్తుంది.

ఉద్యోగం పోయిందా? ఈఎంఐల
గండం గట్టెక్కెదెలా?

- వాస్తవ పరిస్థితులను బ్యాంక్ వారికి తెలియజేయండి
- అంతేతప్ప వారి నుంచి తప్పించుకు తిరగొద్దు
- ఈఎంఐ భారం తగ్గించుకోవడానికి ప్రయత్నించండి
- మీ వద్ద డబ్బుల ఉన్నప్పుడు రుణ మొత్తాన్ని తగ్గించుకోండి

బ్యాంకులు సాధారణంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ముందు, రుణాన్ని రికవరీ చేసుకోవడానికే ఇష్టపడతాయి. ప్రాపర్టీని సీజ్ చేయడం, దానికి వేలం నిర్వహించడం వంటి వాటికి చాలా పనులు ఉంటాయి. అందువల్ల బ్యాంకులు రుణ గ్రహీతతో చర్చలు సాగిస్తాయి. రవి ఆరు ఈఎంఐలు కట్టకపోతే అప్పుడు బ్యాంక్ ఫోర్‌క్లోజర్ ప్రక్రియను ప్రారంభించొచ్చు.

ఇంటి రుణం అంటే ఈఎంఐ ఎక్కువగానే ఉంటుంది. నిధుల కొరతతో ఈఎంఐ చెల్లించలేకపోతే.. ఈఎంఐ మొత్తాన్ని తగ్గించుకోవచ్చు కూడా. ఉదాహరణకు రవి 20 ఏళ్లకు గానూ నెలకు రూ.10,000 ఈఎంఐ కడుతున్నాడు. ఈఎంఐ మొత్తాన్ని తగ్గించాలని బ్యాంక్‌ను కోరొచ్చు. అప్పుడు బ్యాంక్ నెలవారీ ఈఎంఐను 30 ఏళ్లకు గానూ రూ.6,000లకు తగ్గించవచ్చు. ఈ విధానంలో ఎవరికీ నష్టం లేదు. అయితే రవి బ్యాంకుకు ఎక్కువ మొత్తం కటాల్సి వస్తుంది. అయితే ప్రస్తుతం సమస్య గట్టెక్కుతుంది. అలాగే అనుకోని పరిస్థితులు తలెత్తినప్పుడు పేమెంట్ చెల్లింపులు వాయిదా వేయమని బ్యాంక్‌ను కోరొచ్చు. మీ గత చెల్లింపుల చరిత్ర, సమస్య తీవ్రత తెలుసుకొని బ్యాంకు వారు మీకు కొంత



ఉపశమనం కలిగించొచ్చు. ఈఎంఐ భారాన్ని తగ్గించుకున్నప్పుడు కొత్త ఉద్యోగం వచ్చి, అందులో జీతం తక్కువగా ఉన్నా కూడా సమస్య ఉండదు. ఒకవేళ ఎక్కువ వేతనం ఉన్నా, వేరే మార్గంలో డబ్బుల వచ్చినా.. అప్పుడు రుణ మొత్తాన్ని తగ్గించుకుంటే సరిపోతుంది. అప్పుడు ఈఎంఐ కూడా తగ్గుతుంది. అలాగే కొన్ని చోట్ల డెట్ కౌన్సిలింగ్ సెంటర్లు కూడా ఉంటాయి. ఇవి రుణ పునర్ వ్యవస్థీకరణకు సహాయపడతాయి. ఇవి రిఫైనాన్స్ ఆప్షన్ అందిస్తాయి. ఈఎంఐ డిఫాల్ట్ వల్ల క్రెడిట్ స్కోరు దెబ్బతింటుందనే విషయాన్ని గుర్తు పెట్టుకోండి.

భారత ఫార్మా కంపెనీల ఉత్పత్తుల రీకాల్

ముంబయి: భారత్ దిగ్గజ ఫార్మా కంపెనీలు తమ ఔషదాలను అమెరికా మార్కెట్ నుంచి రీకాల్ చేశాయి. వీటిల్లో లుపిన్, సన్‌ఫార్మా, గ్లెన్‌మార్క్ వంటి కంపెనీలు ఉన్నాయి. ఈ విషయం అమెరికా ఎఫ్‌డీఏ తాజా నివేదికలో వెల్లడైంది. లుపిన్ సంస్థ 55 వేల వైల్స్, 1.6 పెట్టెల సెఫ్ట్రియాక్సిన్ ఇంజెక్షన్లను వాపస్ తీసుకుంది. వీటిని



మధ్యప్రదేశ్‌లోని మందీదీప్ ప్లాంట్‌లో తయారు చేశారు. వీటిల్లో కొన్ని అవాంఛనీయ పదార్థాలను గుర్తించడంతో ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. వీటితోపాటు 2.8 సీసాల సెఫ్డినీర్ సిరప్‌ను కూడా వెనక్కి రప్పించింది. ఇదే విధంగా సన్‌ఫార్మా 13,918 కార్టన్ల వెక్యూరోనమ్ బ్రొమైడ్ ఇంజెక్షన్లను వాపస్ తీసుకొంది. జనరల్ అనస్తీషియాగా దీనిని వినియోగిస్తారు. వీటిల్లో కూడా కొన్ని అవాంఛనీయ పదార్థాలు ఉండటంతో వాపస్ తీసుకొన్నట్లు సమాచారం. ఇక గ్లెన్‌మార్క్ ఫార్మస్యూటికల్స్ 96,240 ఎస్ట్రాడియోల్ పరికరాలను వాపస్ తీసుకొంది.

నవంబరులో జియోకు పెరిగిన చందాదారులు

న్యూఢిల్లీ: అతి తక్కువ ధరకే డేటాను అందిస్తూ టెలికాం రంగంలోనే సంచలనాలు సృష్టిస్తున్న రిలయన్స్ జియో కొత్త చందాదారుల పొందే విషయంలోను అగ్రస్థానంలోనే నిలిచింది. 2018 నవంబరు నెలలో జియోకు 88.01లక్షల మంది చందాదారులు అదనంగా చేరారు. దీంతో నవంబరు 30 నాటికి రిలయన్స్ జియోకు మొత్తం 27.16లక్షల మంది చందాదారులు ఉన్నట్లు టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా(ట్రాయ్) వెల్లడించింది. ట్రాయ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం అదనపు చందాదారులు పొందడంలో జియో అగ్రస్థానంలో ఉండగా, బీఎస్ఎన్ఎల్ రెండో స్థానంలో ఉంది. నవంబరు చివరి నాటికి దేశంలో మొత్తం 117.18కోట్ల మంది మొబైల్ ఫోన్ సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఇక బీఎస్ఎన్ఎల్‌కు అదనంగా 3.78లక్షల మంది చందాదారులు చేరారు. భారతీయ ఎయిర్‌టెల్‌కు 1.02లక్షల మంది కొత్త కస్టమర్లు వచ్చి చేరారు. 2018



డిసెంబరు నెలలో డౌన్‌లోడ్ స్పీడ్ తగ్గినప్పటికీ ఆ జాబితాలో జియో అగ్రస్థానంలోనే కొనసాగుతోందని ట్రాయ్ ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. డౌన్‌లోడ్ స్పీడ్ 8శాతం తగ్గి 18.7ఎంబీపీఎస్‌గా నమోదైందని ట్రాయ్ వెల్లడించింది. గత 12 నెలలుగా జియోనే అగ్రస్థానంలోనే కొనసాగుతోంది.

100 శాతం పవర్

- **నెలాఖరులోపు గృహాలకు నూరుశాతం విద్యుదీకరణ పూర్తి**

న్యూఢిల్లీ: దేశంలో నూరు శాతం గృహాలకు విద్యుత్తు కనెక్షన్లు అందజేయాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యం ఈ నెలాఖరకు పూర్తికానుంది. ఈ దిశగా ప్రభుత్వం చాలా వేగంగా అడుగులు వేస్తోంది.

రూ.16,320 కోట్లతో మొత్తం 2.48 కోట్ల ఇళ్లకు విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వాలన్న లక్ష్యంతో సెప్టెంబర్ 2017లో 'సౌభాగ్య' (ప్రధాన మంత్రి సహజ్ బిజ్లీ హర్ ఘర్ యోజన) పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఇప్పటి వరకు ఈ పథకం కింద 2.44 కోట్ల గృహాలకు విద్యుత్తు కనెన్షన్లు కల్పించారు. రోజుకు 30,000 కనెక్షన్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెలాఖరకు లక్ష్యం నెరవేరనుందని అధికారులు చెబుతున్నారు. దేశంలోని అన్ని గృహాలకు విద్యుత్తు కనెక్షన్లు కల్పించాలని ప్రస్తుత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది. దీనిని 2018 డిసెంబర్ నాటికే పూర్తి చేయాల్సి ఉంది. కానీ విద్యుత్తు శాఖ మంత్రి ఆర్.కె. సింగ్ దీనిపై సమీక్ష నిర్వహించి లక్ష్యాన్ని 2019 మార్చి 31కు పొడిగించారు. కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికల, మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో పనుల్లో జాప్యం జరుగుతోంది. మొత్తం నాలుగు రాష్ట్రాల్లో దాదాపు 3.58లక్షల ఇళ్లకు విద్యుత్తును అందజేయాల్సి ఉంది. వీటిల్లో అసోం (1,63,016), రాజస్థాన్ (88,219), మేఘాలయ (88,317), ఛత్తీస్‌గడ్(20,293) ఉన్నాయి.

భద్రతనిచ్చే ట్రావెల్ ఇన్సూరెన్స్

కారు, ద్విచక్రవాహనం, టీవీ, ఎయిర్‌కండిషనర్, స్మార్ట్‌ఫోన్ ఇలా ఖరీదైన వస్తువులు కొన్నప్పుడు తప్పనిసరిగా వాటికి బీమా పాలసీలు ఉండేలా జాగ్రత్త పడుతుంటాం. కేవలం వ్యక్తులు, వస్తువులకే కాదు, మనం చేసే ప్రయాణాలకూ ఇన్సూరెన్స్ ఉండేలా చాలామంది జాగ్రత్తపడుతున్నారు. ఇది ఎవరికో, ఏ కొద్దిమందికో మాత్రమే కాదు. విదేశీ ప్రయాణాలు లేదా స్వదేశీయ ప్రయాణాలు చేస్తున్నప్పుడు ప్రతి ఒక్కరికీ ప్రయాణ బీమా తోడు ఉండాలి. అలాంటి బీమా ఆసరాగా ఉన్నప్పుడు కొత్త ప్రదేశాల్లో మానసికంగానూ, ఆర్థికంగానూ ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడదు. ముఖ్యంగా విదేశాలకు వెళ్ళే ప్రయాణికులకు ట్రావెల్ ఇన్సూరెన్స్ ఉండటం అన్ని విధాలా శ్రేయస్కరం. అందుకే ట్రావెల్ ఇన్సూరెన్స్ ఎలాంటి పరిస్థితుల్లో అవసరం? ఏయే ప్రయాణాలు చేసేటప్పుడు బీమా సౌకర్యం ఉండాలి? ట్రావెల్ ఇన్సూరెన్స్‌తో ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి?

ఈ రోజుల్లో సరదాగానో... వ్యాపార, ఉద్యోగ అవసరాల కోసమో విదేశాలకు అలాగే స్వదేశాల్లోని ప్రసిద్ధిచెందిన ప్రాంతాలకు పర్యటిస్తున్న వారి సంఖ్య తక్కువేమీ లేదు. ఏయే దేశాలు తిరగాలి.. ఏయే ప్రదేశాలు చూడాలి.. ఎంత ఖర్చు అవుతుంది.. ఇలా అన్ని విషయాల్లోనూ కచ్చితమైన ప్రణాళిక ఉంటుంది. కానీ, చాలామంది విదేశాల్లో ఎదురయ్యే అనుకోని, అత్యవస ఖర్చులను తట్టుకునేందుకు వీలుగా ప్రయాణ బీమా పాలసీని తీసుకోవడాన్ని అంతగా పట్టించుకోరు. ప్రయాణ బీమా తీసుకోవడం ద్వారా అనారోగ్య అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడే కాకుండా.. విమానం ఆలస్యం కావడం, వెళ్లిపోవడం, బ్యాగేజీ పోవడంలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ పరిహారం లభిస్తుంది.

ట్రావెల్ ఇన్సూరెన్స్

ప్రస్తుతం చాలా సాధారణ బీమా సంస్థలు విదేశాలకు, అలాగే స్వదేశాల్లోని ముఖ్యమైన ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ప్రయాణ బీమా సౌకర్యాన్ని అందిస్తున్నాయి. పూర్తిస్థాయి బీమా పాలసీ తీసుకున్నప్పుడు అనేక అంశాలకు బీమా రక్షణ కల్పిస్తాయి. కొన్నింటిని కేవలం కొన్ని అవసరాల మేరకే తీసుకునే వెసులుబాటూ ఉంది. మీరు వెళ్లే ప్రాంతం, వ్యవధి, అవసరం, వ్యక్తిగతంగా వెళ్తున్నారా? బందంగా వెళ్తున్నారా? అనేదాన్ని బట్టీ ప్రయాణ బీమా పాలసీలు తీసుకోవచ్చు. వీటి ఆధారంగా కుటుంబ, కార్పొరేట్, సీనియర్ సిటిజన్, విద్యార్థి, ఒకసారి ప్రయాణం, అనేకసార్లు ప్రయాణం ఇలా రకరకాల పాలసీలను ఎంచుకోవచ్చు.



ఎవరు అర్హులు?

ఆరు నెలల వయసు నుంచి 70 ఏళ్ల వయసు వారి వరకూ.. ఈ పాలసీలు అందుబాటులో ఉంటాయి. తీసుకున్న పాలసీని బట్టి, అందే ప్రయోజనాలు మారుతుంటాయి. అయితే, చాలా పాలసీల్లో ఆసుపత్రి, వైద్య చికిత్స ఖర్చులకు పరిహారం లభిస్తుంది. మొత్తం ప్రయాణ ఖర్చులో 5–8 శాతం వరకూ ప్రయాణ బీమా తీసుకునేందుకు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. జీవన ప్రమాణాల స్థాయి అధికంగా ఉన్న దేశాలు, ప్రమాదాలకు ఎక్కువ అవకాశం ఉండే దేశాలకు వెళ్లేప్పుడు బీమా మొత్తం అధికంగా ఉండేలా చూసుకోవాలి.

వ్యాపార పనిమీద వెళుతున్నారా? పర్యాటక ప్రాంతాలను చూడటానికి వెళ్తున్నారా? అనేది కూడా బీమా మొత్తం నిర్ణయించడంలో కీలకమే. సాహస క్రీడల్లాంటి వాటిల్లో పాల్గొనాలనే ఆలోచన ఉన్నప్పుడు దానికి సంబంధించిన అనుబంధ పాలసీని తీసుకోవడం మర్చిపోకూడదు. ఇలాంటి వాటికి ప్రీమియం కూడా అధికంగానే ఉంటుంది.

విదేశాల్లో పర్యటన

కొన్ని దేశాలు తమ దేశానికి వచ్చే విదేశీ పర్యాటకులకు ప్రయాణ బీమా కచ్చితంగా ఉండాలనే నియమం ఉంది. కొన్ని దేశాలు దీని గురించి పట్టించుకోవడం లేదు. 60 ఏళ్లు దాటిన వారు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా వెళ్లాలనుకుంటే కచ్చితంగా ప్రయాణ బీమా ఉండాల్సిందే. వైద్య చికిత్స ఖర్చులు అధికంగా ఉండే యూకే లాంటి దేశాలకు వెళ్తున్నప్పుడు ప్రయాణ బీమా తప్పనిసరిగా తీసుకోవాలి. అయితే, అనారోగ్యం, ప్రమాదాల బారిన పడటంలాంటి సంఘటనల నేపథ్యంలో ఇప్పుడు చాలా దేశాల్లో ప్రయాణ బీమా పాలసీని తీసుకోవాల్సిందిగా చెబుతున్నాయి.

బీమా సమయం-గడువు

విదేశీ ప్రయాణ బీమా పాలసీని ఒకరోజు నుంచి ఆరు నెలల వ్యవధి వరకూ తీసుకునే అవకాశం ఉంది. విహార యాత్రలు, వ్యాపార నిమిత్తం వెళ్లేవారు ఒకసారి పూర్తి ప్రయాణానికి వర్తించేలా పాలసీని ఎంపిక చేసుకోవచ్చు. అనేకసార్లు విదేశాలకు వెళ్లివచ్చే వారు ఏడాది వ్యవధికి పాలసీని తీసుకోవచ్చు. ఈ రెండు తరహా పాలసీలూ ప్రయాణంలో ధీమానిచ్చేవే. ఒకసారి పాలసీని ఆరు నెలల కాలానికి తీసుకుంటే.. మరో ఆరు నెలలకు దాన్ని పొడిగించుకునే వీలుంది. అయితే, పాలసీ తీసుకున్న ఆరు నెలల్లోపు ఏదైనా క్లెయిం చేసుకున్నప్పుడు మరోసారి పునరుద్ధరించేందుకు బీమా సంస్థలు అంగీకరించకపోవచ్చు. కాబట్టి, ముందుగానే ప్రయాణానికి తగ్గట్టుగా బీమా పాలసీనీ తీసుకోవడం మేలు.

బీమాకి వర్తించని అంశాలు

చాలావరకూ పాలసీలు ముందస్తు వ్యాధుల చికిత్సకు పరిహారం ఇవ్వవు. ముఖ్యంగా హెచ్ఐవీ, మానసిక వ్యాధులకు. విదేశాల్లో క్రిమినల్ చర్యలకు పాల్పడినప్పుడు బీమా పరిహారం దక్కదు. ఉగ్రవాద చర్యల కారణంగా అత్యవసర పరిస్థితులు నెలకొన్నప్పుడు, ఆత్మహత్య చేసుకుంటే పాలసీ పరిహారం ఇవ్వదు. పాలసీ తీసుకునేముందు వేటికి పరిహారం ఇస్తారు? వేటిని మినహాయిస్తారు? అనే విషయంలో స్పష్టమైన అవగాహన ఉండటం మంచిది.

ట్రావెల్ బీమా- విదేశీ ప్రయాణం

- విదేశీ, స్వదేశాల్లో చేసే ప్రయాణాల్లో అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరితే చికిత్సకు.
- అనారోగ్య అత్యవసర పరిస్థితుల్లో భారత్‌కు రావడానికి.
- అనుకోని విధంగా మరణిస్తే.. మతదేహాన్ని తరలించేందుకు.
- ప్రమాదవశాత్తూ అయిన గాయాల చికిత్సకు.
- ప్రయాణంలో బ్యాగేజీ పోయినప్పుడు.
- కొత్త పాస్‌పోర్టు తీసుకునేందుకు అయ్యే ఖర్చు.
- విదేశీ పర్యటనల్లో బీమా తీసుకున్న వ్యక్తి ద్వారా థర్డ్‌పార్టీకి ఏదైనా నష్టం వాటిల్లి, దానికి పరిహారమివ్వాల్సి వచ్చినప్పుడు. ప్రయాణ బీమా ద్వారా ఆ పరిహారాన్ని క్లెయిం చేసుకునే అవకాశం కల్పిస్తుంది.


మహేష్ బాబు

క్రైమ్ థ్రిల్లర్‌లో మహేష్

సూపర్‌స్టార్ మహేష్ ప్రస్తుతం వంశీ పైడిపల్లి దర్శకత్వంలో తన 25వ చిత్రం 'మహర్షి' చిత్రీకరణతో బిజీగా ఉన్నారు. ఈ సినిమా ఫైనల్ స్టేజ్‌కు చేరుకుంది. దీని తర్వాత మహేష్.. సుకుమార్ దర్శకత్వంలో మైత్రీమూవీ మేకర్స్ బ్యానర్‌పై సినిమా చేయబోతున్నారు. ఇది పూర్తి కాగానే 'అర్జున్ రెడ్డి' ఫేమ్ సందీప్ వంగా దర్శకత్వంలో సినిమా చేయబోతున్నారు. సందీప్ డైరెక్షన్‌లో మహేష్ ప్రాజెక్ట్ చాలా రోజులుగా వినపడుతున్నదే. అయిత ఉన్న కమిట్‌మెంట్ కారణంగా 'మహర్షి'తో బిజీ అయ్యారు. ఆలోపు సందీప్ వంగా 'అర్జున్ రెడ్డి' బాలీవుడ్ రీమేక్ 'కబీర్ సింగ్' పూర్తి చేసే పనిలో పడ్డాడు. ఈ రీమేక్ పని పూర్తి చేసిన సందీప్ మహేష్ సినిమా స్క్రిప్ట్‌పై పూర్తి స్థాయిలో వర్క్ చేయాల్సి ఉంది. ఈలోపు మహేష్ సుకుమార్ సినిమాను కూడా పూర్తి చేసుకుంటాడు. మహేష్ కోసం సందీప్ వంగా క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో కథను సిద్ధం చేస్తున్నాడని వార్తలు వినపడుతున్నాయి.



మనం మూవీ
manammovie
సోమవారం 21 జనవరి 2019 హైదరాబాద్ 6


అల్లు అర్జున్

మీ అశీర్వాదం

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్‌ను ట్విట్టర్‌లో ఫాలో అయ్యేవారి సంఖ్య మూడు మిలియన్స్‌కు చేరుకుంది. ఇంత మంది ఫాలోవర్స్‌ను రీచ్ కాగానే.. బన్ని తన అభిమానులకు, ప్రేక్షకులకు థాంక్స్ చెప్పాడు. ''ట్విట్టర్‌లో మూడు మిలియన్ ఫాలోవర్స్.. మీరు నాపై చూపించిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు. ఇది నా బలం కాదు.. మీ అశీర్వాదం'' అంటూ మెసేజ్‌ను పోస్ట్ చేశారు బన్ని. ప్రస్తుతం బన్ని త్రివిక్రమ్ దర్శకత్వంలో సినిమా చేయబోతున్నాడు. ప్రస్తుతం సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి తర్వాత బన్ని, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి.

ఆత్మ విమర్శ చేసుకునే దమ్ము అఖిల్‌లో ఎక్కువ

- ఎన్టీఆర్

అఖిల్ అక్కినేని హీరోగా శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి పతాకంపై బివిఎస్ఎన్.ప్రసాద్ నిర్మిస్తోన్న చిత్రం 'మిస్టర్ మజ్ను'. వెంకీ అట్లూరి దర్శకుడు. జనవరి 25న సినిమా విడుదలవుతోంది. ఈ సందర్భంగా శనివారం ఈ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రైలర్‌ను విడుదల చేశారు. తొలి టికెట్‌ను కింగ్ నాగార్జున చేతుల మీదుగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ కోనుగోలు చేశారు. ఈ సందర్భంగా అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ''ఎన్టీఆర్ మా పెద్ద పెద్దబ్బాయి. తను నన్ను ఎంతో ఆప్యాయంగా బాబాయ్ అని పిలుస్తుంటాడు. అఖిల్, తారక్ నుండి యాక్టింగ్, మాస్ నేర్చుకోవాలి. బివిఎస్ఎన్.ప్రసాద్‌గారికి నిర్మాతగా 25వ సినిమా. తమన్ ఎక్స్‌ట్రార్డినరీ మ్యూజిక్ ఇచ్చాడు. వెంకీ అట్లూరి తొలిప్రేమ చూశాను. లవ్‌స్టోరీకి ఏ అంశాలు కావాలో వెంకీ బాగా తెలుసు. నవ్వించడం, ఏడిపించడం, ప్రేమించడం వెంకీకి తెలుసు. పాటలు బావున్నాయి. కొన్ని సీన్స్ చూశాను. చాలా బావున్నాయి. సినిమా తప్పకుండా హిట్ అవుతుంది. మజ్ను టైటిల్ ఎవరిది? నాన్నగారి టైటిల్.. తర్వాత నా దగ్గరికి వచ్చింది. ఆ రెండు సినిమాలు ఎంత పెద్ద హిట్ అయ్యాయో, ఈ సినిమా కూడా అంత పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను'' అన్నారు. ఎన్టీఆర్ మాట్లాడుతూ ''నాగార్జునగారిని నేను బాబాయ్ అని పిలిస్తే.. ఆయన నన్ను అబ్బాయ్ అని పిలుస్తుంటారు. కాబట్టి ఇక్కడకు గెస్ట్‌లా కాకుండా కుటుంబ సభ్యుడిలా వచ్చాను. ప్రసాద్‌గారిని దగ్గరగా గమనించాను. ఆయనకు వ్యాపారం తెలియదు. సినిమా అంటే వ్యామోహం. అదే ఆయనలో గొప్ప లక్షణం. సంపాదించిన ప్రతి రూపాయిని తిరిగి చలనచిత్ర సీమకే అందించే గొప్ప నిర్మాత. అలాంటి నిర్మాత పది కాలాల పాటు సుఖంగా ఉండాలి. మిస్టర్ మజ్ను అనే సినిమా ఆయన కెరీర్‌లో మైలురాయి కావాలి. నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తల్లో చాలా తక్కువ మంది ఫ్రెండ్స్ ఉండేవాళ్లు. వాళ్లతో వెంకీ ఒకడు. తను నాకొక నటుడిగా పరిచయం. తర్వాత రచయితగా పరిచయం. తర్వాత దర్శకుడిగా పరిచయమైయ్యాడు. నేను వెంకీకి కూడా చెప్పని మాట ఒకటుంది. తను నటుడిగా చేశాడు, రైటర్ అంటున్నాడు.. ఇప్పుడు దర్శకుడు అంటున్నాడు.. అనుకున్నాను. నాకు తనలో చిన్న కన్‌ఫ్యూజన్ కనపడేది. తను రాణించకపోతే ఏం చేస్తాడు? అనే బెరుకు, భయం ఉండేది. తొలిప్రేమ చిత్రం చూసిన తర్వాత తనను చూసి గర్వపడ్డాను. అలాగే మిస్టర్ మజ్ను తన కెరీర్‌లో బెస్ట్ మూవీ అవుతుంది. తమన్‌లో మంచి విషయం ఉంది. తన చుట్టూ ఉన్న నెగిటివిటీని దాటి అది తొలిప్రేమ, అరవిందసమేతతో ప్రూవ్ అయ్యింది. ఇప్పుడు మిస్టర్ మజ్ను మరో ఉదాహరణ. తమన్ ఫెంటాస్టిక్ మ్యూజిక్ అందించాడు. తను ఇంకా గొప్ప చిత్రాల్లో పనిచేయాలని కోరుకుంటున్నాను. ఇక నా తమ్ముడు అఖిల్ గురించి చెప్పాలంటే.. ఓ నటుడికి ముఖ్యంగా కావాల్సిన ఆత్మ విమర్శ అఖిల్‌లో ఉన్నట్లు ఎవరికీ ఉండదు. ఆత్మ విమర్శ చేసుకోవాలంటే దమ్ముండాలి. ఎన్నిసార్లు తనని తాను ఆత్మ విమర్శ చేసుకుంటూ, తనని తాను మార్చుకుంటూ, తన పంథాని తాను మార్చుకుంటూ ఈ మజిలీకి చేరాడు. 'అఖిల్ విల్ బి ఫైనెస్ట్ ఆర్టిస్ట్' అని అందరూ అనుకునేంత గొప్పనటుడు అవుతాడని నేను చెబుతున్నాను. నేను కూడా మీ అందరితో పాటు ఆరోజు కోసం వెయిట్ చేస్తుంటాను. ఆరోజు ఎంతో దూరంలో లేదు. దగ్గర్లోనే ఉంది. అది మిస్టర్ మజ్ను అనే చిత్రంతో తెలుస్తుంది. ఈ చిత్రం, అఖిల్ కెరీర్‌లో ఒక గొప్ప చిత్రంగా మిగలాలి అని ఆ దేవుడ్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను'' అన్నారు. అక్కినేని నాగచైతన్య మాట్లాడుతూ ''వెంకీ అట్లూరి అఖిల్‌కు చాలా చక్కటి టైటిల్ పెట్టాడు. తను ఫైట్స్ బాగా చేస్తాడు. డ్యాన్సులు బాగా చేస్తాడని మనకు తెలుసు. తనని పూర్తి స్థాయి లవ్‌స్టోరీలో చూడాలని ఉండేది. అది ఈ సినిమాతో తీరుతుంది'' అన్నారు. అఖిల్ అక్కినేని మాట్లాడుతూ ''సినిమాను మొదలు పెట్టి సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేయాలంటే మంచి నిర్మాత కావాలి. ఈ సినిమాకు గాడ్‌ఫాదర్ బివిఎస్ఎన్.ప్రసాద్‌గారు. మా తాతగారితో సినిమా చేసిన ఆయన నన్ను నమ్మి సినిమా చేసినందుకు ఆనందంగా, గర్వంగా ఉంది. డైరెక్టర్ వెంకీ నాకు మంచి ఫ్రెండ్. మూడేళ్ల క్రితం నాకు తను ఈ స్క్రిప్ట్ చెప్పాడు. మూడో సినిమాకు ఈ స్క్రిప్ట్ కరెక్ట్, వెయిట్ చేస్తావా? అన్నాను. తను సరేనని వెయిట్ చేసి ఇప్పుడు సినిమా తీశాడు. నాన్న ఇచ్చే సపోర్ట్, ఇచ్చే గైడెన్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే. మా కోసం ఎంతో కష్టపడ్డారు. ఆయన లేకుంటే ఈ సినిమా లేదు. ఎన్టీఆర్‌ని నేను టైగర్ అనే పిలుస్తాను. నిజంగా ఆయన టైగర్. ఎందుకంటే ఆయన ఎనర్జీని ఎవరూ మ్యాచ్ చేయలేరు. తారక్‌గారు అంటే ఆయన తట్టుకోలేరు. తను ఈ ఫంక్షన్‌కి వస్తున్నానని చెప్పగానే తనకు థాంక్స్ మెసేజ్ పంపాను. 'అరే అలా ఫార్మల్‌గా ఉండకు. ఇది నా బాధ్యత' అని తను అన్నాడు. అక్కినేని అభిమానులకు, ఎన్టీఆర్ అభిమానులకు థాంక్స్. మీరే మా ధైర్యం, మా అండ'' అన్నారు.

చిత్ర దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ ''నేను అక్కినేని అభిమానిని. నేను థియేటర్‌లో చూసిన తొలి సినిమా శివ. ప్రేమ్‌నగర్‌ను చూసి అలాంటి ఓ సినిమా చేయాలనుకున్నాను. అందుకే ఆ సినిమాలో ఇంపార్టెంట్ డైలాగ్ తీసుకుని ఈ సినిమాలో హీరో క్యారెక్టరైజేషన్‌కు పెట్టాం. థమన్, జార్జ్, సతీష్, అవినాష్ నవీన్, శేఖర్ మాస్టర్, ఆది, రాజా, ప్రియదర్శి, శ్రీమణి.. ఇలా అందరం హార్ట్ పెట్టి పనిచేశాం. సినిమా రేంజ్ ఏంటో చెప్పలేను కానీ.. సినిమా కోసం చాలా కష్టపడ్డాం. మా ప్రయత్నాన్ని సపోర్ట్ చేయాలని కోరుతున్నాం'' అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్.థమన్ మాట్లాడుతూ ''జీవితంలో నమ్మకం అనేది చాలా ముఖ్యం. అలాంటి నమ్మకాన్ని నాపై పెట్టుకున్న దర్శకుడు వెంకీకి థాంక్స్. ఆ భయంతోనే ఈ సినిమాకు మ్యూజిక్ అందించాను. శ్రీమణి ట్యూన్‌కు తగినట్లు సాహిత్యాన్ని అందించాడు. ఆల్బమ్‌ను సక్సెస్ చేసిన అందరికీ థాంక్స్'' అన్నారు.



'యాత్ర'లో వై.ఎస్.జగన్

వైఎస్ఆర్‌సిపి పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి సినిమాలో నటించారు. ఇంతకు ఏ సినిమాలో అని అనుకుంటున్నారా? ఆయన తండ్రి బయోపిక్ 'యాత్ర' సినిమాలో.. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి బయోపిక్‌ను 'యాత్ర' పేరుతో తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. మహి వి.రాఘవ్ దర్శకత్వంలో విజయ్ చిల్లా, శశిదేవి రెడ్డి నిర్మాతలుగా రూపొందుతోన్న ఈ సినిమాలో వై.ఎస్.పాదయాత్ర గురించి ప్రముఖంగా సినిమా ఉంటుంది. మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి ఇందులో వై.ఎస్.ఆర్ పాత్రలో నటించారు. వై.ఎస్.జగన్ పాత్రలో ఎవరు నటిస్తారనే దానిపై అప్పట్లో సూర్య, కార్తిల పేర్లు ప్రముఖంగా వినపడ్డాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం వై.ఎస్.జగన్ పాత్రలో ఆయనే నటించారట. ఆయన పాత్రకు సంబంధించిన చిత్రీకరణ పూర్తయ్యిందట. వై.ఎస్.జగన్ తొలిసారి 'యాత్ర' సినిమాలో నటించారు. దర్శక నిర్మాతలు అడగ్గానే పాజిటివ్‌గా స్పందించిన జగన్ వెంటనే సినిమా చేశారట.

'మణికర్ణిక' నిర్మాతకు అస్వస్థత


కంగనా రనౌత్

కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటిస్తున్న చిత్రం 'మణికర్ణిక: ది క్వీన్ ఆఫ్ ఝాన్సీ'. ఈ సినిమాకు కమల్ జైన్ నిర్మాత. ఆయన ఉన్నట్లుండి అస్వస్థతకు గురికావడంతో దగ్గరలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. కమల్ పక్షవాతానికి గురయ్యారు. వైద్యులు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్సను అందిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. ''ఆసుపత్రిలో చేరాల్సిన సమయం కాదు. ఫలితం దక్కే సమయంలో ఇలా అనారోగ్యానికి గురించి అంత కంటే సబబు కాదు. ప్రమోషన్స్‌లో యూనిట్‌ను చాలా మిస్ అవుతున్నాను. వీలైనంత తర్వగా కోలుకుని తిరిగి వస్తాను. కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న జీ స్టూడియోస్‌కు ధన్యవాదాలు. మన డ్రీమ్ ప్రాజెక్ట్ సక్సెస్ పార్టీని అందరం కలిసి సెలబ్రేట్ చేసుకుంటాం.. జైహింద్'' అంటూ కమల్ జైన్ ట్విట్టర్‌లో మెసేజ్ పోస్ట్ చేశారు. జాగర్లమూడి క్రిష్, కంగనా రనౌత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని 'యు/ఎ' సర్టిఫికేట్‌ను పొందింది. 2 గంటల 28 నిమిషాల వ్యవధితో సినిమా ఈ నెల 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

రావు రమేష్ వాయిస్ ఓవర్‌తో...

ఆర్.పి.ఎ క్రియేషన్స్ బ్యానర్ ఆర్.సుదర్శన్ రెడ్డి నిర్మాతగా తెరకెక్కుతున్న చిత్రం 'ప్రేమకథాచిత్రమ్ 2' హరి కిషన్ దర్శకుడు. సుమంత్ అశ్విన్, సిద్ధి ఇద్నాని జంటగా నటిస్తున్నారు. నందితా శ్వేత మెయిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి రావు రమేష్ వాయిస్ ఓవర్ అందిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఫిబ్రవరి 22న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ''ప్రేమకథా చిత్రమ్ ఎంతటి ఘనవిజయం సాధించిందో అందరికీ తెలిసిందే. దీనికి సీక్వెల్‌గా వస్తున్న ప్రేమకథాచిత్రమ్ 2ని కూడా అంతే క్రేజ్‌తో ఉంటుంది. హిందీ శాటిలైట్, డబ్బింగ్ రైట్స్‌ని కోటి నలభై మూడు లక్షలకి కొనుగోలు చేశారు. మనందరికీ ఎంతో ఇష్టమైన నటుడు రావు రమేష్ గారు ఈ చిత్రం కోసం వాయిస్ ఓవర్ చెప్పడం విశేషం. ఆయన వాయిస్ ఓవర్‌తో ప్రేక్షకులు కథలోకి లీనమవుతారు. ఆయనకు ఈ సందర్భంగా మా యూనిట్ తరపున స్పెషల్ థాంక్స్ తెలియజేస్తున్నాం. ఇక ఈ చిత్రంలో నందితా శ్వేత మెయిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే సుమంత్ అశ్విన్ హీరోగా, సిద్ధి ఇద్నాని మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. విద్యుల్లేఖ, ప్రభాస్ శ్రీను మధ్య వచ్చే కామెడీ హిలేరియస్‌గా ఉంటుంది. ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఫిబ్రవరి 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నాం. పూర్తి సర్‌ప్రైజింగ్ ఎంటర్‌టైనర్ గా తెరకెక్కుతున్న మా ప్రేమకథాచిత్రమ్ 2 అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందనే నమ్మకముంది'' అని అన్నారు.



పవర్ ఫుల్ పాత్రలో అన్నపూర్ణమ్మ



ఎవరెస్టు ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ఎం ఎన్ ఆర్ చౌదరి నిర్మిస్తున్న చిత్రం 'అన్నపూర్ణమ్మ గారి మనవడు'. సీనియర్ నటి అన్నపూర్ణమ్మ ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో మాస్టర్ రవితేజ టైటిల్ రోల్ ప్లే చేస్తున్నారు. నర్రా శివనాగేశ్వర్ రావు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను అమరావతి పరిసర ప్రాంతంలో ఉన్న అందమైన ఓ గ్రామంలో షూటింగ్ చేయనున్నారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ ''పల్లెటూరిలో ఎవరికీ ఏం జరిగినా రచ్చబండ పంచాయతీ దర్బార్‌లో పెద్ద దిక్కైన అక్కినేని అన్నపూర్ణమ్మ అనే వినూత్న పవర్ ఫుల్ పాత్రలో నటీమణి అన్నపూర్ణ కనిపిస్తున్నారు. ఆ పల్లెటూరిలోనే ఆమెకు ధీటుగా ఎదురెళ్లే వాసి రెడ్డి వెంకటాద్రి నాయుడుగాబెనర్జీ నటిస్తున్నారు. ఇక షూటింగ్ సెట్ విషయానికి వస్తే.. ఆ ఊరిలోనే పంచాయతీ దర్బార్ సెట్ అందరినీ ఆకర్షింప చేస్తుంది. అంతేకాకుండా పంచాయతీ సన్నివేశాలకుగానూ రెండు వందలమంది జూనియర్ ఆర్టిస్టులతో ఆసక్తికరంగా తెరకెక్కించారు దర్శకుడు. ప్రస్తుతం మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంలో అర్చన హీరోయిన్ గా నటిస్తుండగా జీవ, రఘు బాబు , కాటమంచి రఘు, తాగుబోతు రమేష్, సుమన్ శెట్టి, శ్రీ హర్ష, అదుర్స్ సాయి, రమాప్రభ, శ్రీలక్ష్మి, ప్రభ, జయ వాణి తదితరులు నటిస్తున్నారు'' అన్నారు.


కీర్తి సురేష్

మరోసారి అదే హీరోతో

తమిళ అగ్ర కథానాయకుడు విజయ్ తన తదుపరి చిత్రాన్ని అట్లీ దర్శకత్వంలో చేయబోతున్న సంగతి తెలిసిందే. కల్పాతి అఘోరం నిర్మించనున్న ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటిస్తుంది. మరో హీరోయిన్ కూడా ఇందులో నటిస్తున్నారట. ఆ హీరోయిన్ కోసం కీర్తి సురేష్‌తో యూనిట్ సంప్రదింపులు జరుపుతుంది. అంతా ఓకే అయితే 'సర్కార్' తర్వాత మరోసారి విజయ్‌తో కీర్తి సురేష్ నటిస్తుంది. 'థెరి', 'మెర్సల్'(తెలుగులో అదిరింది) సినిమాల తర్వాత విజయ్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందబోయే హ్యాట్రిక్ మూవీ ఇది. ఇదొక స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కనుంది. ఇందులో విజయ్ కోచ్ పాత్రలో కనపడనున్నారట. ఈ ఏడాది దీపావళి సినిమాను విడుదల చేయడానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.



170 మంది గల్లంతు

- లిబియాతీరంలో వలసదారుల పడవలు బోల్తా
- అనేక మందిని రక్షించిన ఇటలీ నావికాదళం

రోమ్, జనవరి 20: మధ్యధరా సముద్రంలో విషాదం చోటు చేసుకొంది. వలసదారులతో ప్రయాణిస్తున్న రెండు పడవలు మునిగిపోవడంతో దాదాపు 170 మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారంతా చనిపోయి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. లిబియా తీరంలో శనివారం ఒక పడవ మునిగిపోయినట్లు ఇటలీ నావికాదళం వెల్లడించింది. దీనిలో దాదాపు 117 మందికిపైగా ఉన్నట్లు వారు అంచనా వేశారు. వీరిలో 10 మంది మహిళలు, ఇద్దరు చిన్నారులు, ఒక శిశువు కూడా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ పడవ లిబియాలోని గారాబుల్లి రేవు నుంచి ప్రయాణం మొదలు పెట్టిన 10 గంటల తర్వాత మునిగిపోయినట్లు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ మైగ్రేషన్ ప్రతినిధి వెల్లడించారు. ఈ పడవలో మొత్తం 120 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. మరో పడవ మొరాకో నుంచి బయల్దేరి మధ్యదరా సముద్రానికి పశ్చిమాన అలబోరన్ సముద్రంలో మునిగిపోయింది. ఈ పడవలో 53 మంది ఉన్నారు. ఈ పడవ నుంచి ప్రాణాలతో బయటపడిన ఒక వ్యక్తిని తీరప్రాంతంలో అధికారులు గుర్తించి చికిత్స అందిస్తున్నారు. ఇవి కాకుండా లిబియాలోని జువార తీరంలో మరో పడవ మునగడంతో తాము 47 మందిని రక్షించినట్లు ఛారిటీ సీ వాచ్ సంస్థ వెల్లడించింది.

రాత్రి 8 తర్వాత మద్యం బంద్

- రాజస్థాన్ ప్రభుత్వం ఆదేశాలు

జైపూర్, జనవరి 20: మద్యం అమ్మకాలకు సంబంధించి రాజస్థాన్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుఉంది. రాత్రి 8 తర్వాత మద్యం అమ్మకాలపై నిషేధం విధించింది. మద్యం అలవాటును తగ్గించడంలో భాగంగా తాము ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. వాస్తవానికి 2008లోనే ఈ రకమైన ఆదేశాలను అప్పటి ప్రభుత్వం జారీ చేసింది. కానీ అమలు అంతంత మాత్రంగా ఉంది. ఇకపై ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాల్సిందేనని, ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై భారీగా జరిమానా విధిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.



సిద్దరామయ్యకు బెంజికారు

- కారు విలువ రూ.2 కోట్లు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే బహుమానం

బెంగళూరు, జనవరి 20: కర్ణాటక రాజకీయాల్లో కొనసాగుతున్న హైడ్రామా మరో మలుపు తీసుకుంది. ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే నుంచి మాజీ సీఎం సిద్ధరామయ్యకు 2019 మోడల్ మెర్సిడస్ బెంజికారు బహుమతిగా ముట్టినట్టు బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. క్విడ్‌ప్రోకోలో భాగంగా హెబ్బాళ్ ఎమ్మెల్యే బైరాటి సురేశ్ కొత్త కారు బహుమతిగా ఇచ్చినట్టు ఆ పార్టీ పేర్కొంది. ఈ కారు ధర మార్కెట్లో రూ.1.8 కోట్లుగా ఉంటుందని అంచనా. కర్నాటకలోని అత్యంత సంపన్నులైన ఎమ్మెల్యేల్లో సురేశ్ కూడా ఒకరు. ఎన్నికల అఫిడవిట్లో ఆయన తన ఆస్తులను రూ.416 కోట్లుగా పేర్కొన్నారు. అయితే తనపై వచ్చిన ఆరోపణలను సురేశ్ ఖండించారు. అది తాను వాడుతున్న కారేననీ.. సిద్ధరామయ్య ఒకసారి తన కారు ఇవ్వాలని అడగడంతో ఇచ్చానని పేర్కొన్నారు. సురేశ్‌కు ఇటీవల కర్ణాటక రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పదవి వచ్చింది. ఇందులో భాగంగానే క్విడ్ ప్రోకో కింద సురేశ్ కొత్త బెంజి కారును బహుమతిగా ఇచ్చారని బీజేపీ ఆరోపిస్తోంది.

ఓటమికి ఇప్పటి నుంచే సాకులు



- ఈవీఎంలపై మహాకూటమి ఆరోపణలు
- మేం ప్రజలతో మమేకమవుతాం
- విపక్షాలు ఒకరితో ఒకరు పొత్తులు: మోదీ

న్యూఢిల్లీ, జనవరి 20: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటమికి అప్పుడే 'మహాకూటమి' సాకులు వెతుక్కోవడం మొదలుపెట్టిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈవీఎంలను విలన్‌గా చూపించడం మొదలు పెట్టారని ఆరోపించారు. ప్రతి పార్టీ ఎన్నికల్లో గెలవాలనుకోవడం సహజమేనని, అయితే ప్రజలు అవివేకులనుకుంటే అంతకంటే తెలివితక్కువతనం ఉండదన్నారు. గోవా పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలతో మోదీ ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. విపక్ష పార్టీలు ఒకరితో మరొకరు పొత్తు పెట్టుకుంటే, తమ పార్టీ 125 కోట్ల ప్రజలతో మమేకమవుతోందని చెప్పారు. వంశ పారపర్యం, అవినీతి, ప్రతికూల భావాలు, అసమానత్వ భావాలున్న వారంతా కలిసి ఏర్పాటు చేసుకుంటున్నదే 'మహాకూటమి' అని ఎద్దేవా చేశారు. ''2019 ఎన్నికల్లో ఓటమిని ఇప్పటి నుంచే విపక్షాలు ఊహిస్తున్నారు. ఇందుకోసం సాకులు వెతుక్కుంటున్నారు. ఆ ఓటమి నెపాన్ని ఈవీఎంలపై నెట్టివేసేందుకు యత్నిస్తున్నారు. కోల్‌కతాలో జరిగిన మహాకూటమి ర్యాలీలో విపక్షాల నేతలు ఈ అంశంపైపే ప్రధాన దృష్టి కేంద్రీకరించారు'' అని ప్రధాని పేర్కొన్నారు. టీఎంసీ సారథ్యంలో జరిగిన విపక్షాల మహార్యాలీపై మోదీ మాట్లాడుతూ... 'కోల్‌కతాలో వేదికను పంచుకున్న నేతల్లో చాలామంది ప్రముఖ నేతల కొడుకులు, సొంత పిల్లలను పైకి తీసుకురావాలని కోరుకుంటున్న వారే' అని పరోక్షంగా టీడీపీ చీఫ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుమారుడిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్‌పై ప్రశంసలు కురిపిస్తూ... 'నా ప్రియతమ మిత్రుడు మనోహర్ జీ, గోవా పాపులర్ ముఖమంత్రి, ఆధునిక గోవా రూపశిల్పి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. ఆరోగ్యం బాగోలేనప్పటికీ పని పట్ల ఆయనకున్న తపన మనందరికీ స్ఫూర్తిదాయకం' అని మోదీ అన్నారు.

మందిరాన్ని మేనిఫెస్టోలో పెడితేనే..

- బీజేపీకి మద్దతు ఇస్తాం: వీహెచ్‌పీ

న్యూఢిల్లీ, జనవరి 20: బీజేపీకి పెద్ద షాకిచ్చే ప్రకటన చేసింది విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ). ఒకవేళ రామమందిర నిర్మాణాన్ని తన మేనిఫెస్టోలో పెడితే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతిస్తామని వీహెచ్‌పీ స్పష్టం చేసింది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో పాల్గొన్న వీహెచ్‌పీ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు అలోక్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ మాకు అన్ని దారులు మూసేసింది. కానీ వాళ్లు ఆ దారులు తెరిచి రామ మందిరాన్ని మేనిఫెస్టోలో చేర్చగలిగితే ఆ పార్టీకి మద్దతిచ్చే అంశాన్ని పరిశీలిస్తాం అని అలోక్ స్పష్టం చేశారు. రామ మందిరంపై చట్టం తీసుకురావాలంటూ బీజేపీపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ నెల 31న వీహెచ్‌పీ ధర్మ సన్సద్‌ను నిర్వహించనున్న నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు ప్రాధాన్యం సంతరించుకుంది.

కశ్మీర్‌లో ఒంటరి పోరు

- మిత్రులతో కలిసి సర్కారు: రాంమాధవ్

శ్రీనగర్, జనవరి 20: జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేసే అవకాశం ఉందని, ఎన్నికల తర్వాత కొందరు మిత్రులతో కలిసి సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని సీట్లలోనూ బీజేపీ పోటీ చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు పొత్తులు పెట్టుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని ఆదివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. ఎన్నికల తర్వాత బీజేపీ పెద్ద పార్టీగా అవతరిస్తుందన్నారు. సుస్థిర ప్రభుత్వం కోసం కలిసొచ్చే మిత్రులను కలుపుకొని వెళ్లేందుకు వెనుకాడమని ఆయన తెలిపారు.

జమ్మూకశ్మీర్‌లో త్వరలో జరుగనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ఫిబ్రవరి 3న ప్రధాని మోదీ ప్రారంభిస్తారని రామ్ మాధవ్ తెలిపారు. ఏప్రిల్-మేలో పార్లమెంటు ఎన్నికలు జరుగనుండగా, అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనేందుకు కూడా బీజేపీ సిద్ధంగా ఉందని చెప్పారు. అయితే ఈ రెండు ఎన్నికలూ ఒకేసారి జరుపుతారా, విడివిడిగా జరుపుతారా అనేది ఎన్నికల సంఘం నిర్ణయించాల్సి ఉంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ సానుకూలంగా లేదంటూ వస్తున్న వదంతులను రామ్ మాధవ్ కొట్టివేశారు. రాష్ట్రంలో సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు జరపాలని బీజేపీ కోరుకుంటోందన్నారు. ఓడిపోతామనే భయంతోనే కొన్ని పార్టీలు ఎన్నికలు వాయిదా వేయాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. కశ్మీర్ పండిట్ల పునరావాసంపై అడిగిన ఓ ప్రశ్నకు...కశ్మీర్ పండిట్ల సహాయ, పునరావాసానికి, రాష్ట్రానికి తిరిగి రప్పించేందుకు తాము రోడ్ మ్యాప్ సిద్ధం చేశామని, కశ్మీర్ లోయలో సానుకూల పరిస్థితి నెలకొనగానే దానిని అమలు చేస్తామని సమాధానమిచ్చారు. పండిట్ టౌన్‌షిప్స్ కోసం ఐదు ప్రాంతాలను తాము గుర్తించినప్పటికీ వివిధ కారణాల వల్ల అది కార్యరూపంలోకి దాల్చలేదన్నారు. భద్రతా పరిస్థితులే ఇందుకు ఓ ప్రధాన కారణమని ఆయన చెప్పారు.

మోదీకి ప్రత్యామ్నాయం లేదు

- బీజేపీ రాకుంటే దేశంలో అరాచకమే
- బలమైన లేదా బలహీన ప్రభుత్వమా?
- వచ్చే ఎన్నికల్లో ఇదే అంశానికి ప్రాధాన్యం
- కేంద్ర మంత్రి ప్రకాశ్ జావడేకర్

న్యూఢిల్లీ, జనవరి 20: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోదీకి ప్రత్యామ్నాయం లేదని, ఆయనను కాదనుకుంటే దేశంలో అరాచకం నెలకొంటుందని కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ అన్నారు. కోల్‌కతాలో శనివారం జరిగిన విపక్షాల ర్యాలీపై ఆయన విమర్శలు గుప్పిస్తూ, ప్రజలు బలమైన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారా, బలహీన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారా అనేది ఎన్నికల కీలకాంశాల్లో ఒకటవుతుందన్నారు. 'కోల్‌కతాలో శనివారం జరిగిన ర్యాలీని చూడండి. విపక్షాలన్నీ ఒకే వేదికపైకి వచ్చాయి. మోదీని గద్దె దింపడమే ఆ పార్టీల ఏకైక లక్ష్యమని చాలా స్పష్టంగా తేలింది. మరి మోదీకి ప్రత్యామ్నాయం ఎవరు?. ఆ ప్రత్నామ్నాయం ఎవరో వారు చూపించలేదు. మోదీ లేకుంటే దేశంలో అరాచక పరిస్థితులకు వీలుంది' అని జవదేకర్ అన్నారు. గతంలో ఐకే గుజ్రాల్, చంద్రశేఖర్, హెచ్‌డీ దేవెగౌడ సారథ్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వాలను ప్రస్తావిస్తూ, బలహీన ప్రభుత్వాల హయాంలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, అదే ప్రజలు మోదీ సారథ్యంలో పటిష్టమైన, విధానాలకు కట్టుబడిన ప్రభుత్వం వల్ల చేకూరే ప్రయోజనాలను కూడా చవిచూశారని అన్నారు. బలమైన ప్రభుత్వం కావాలో, బలహీన ప్రభుత్వాన్ని ఎంచుకుంటారో ప్రజలే తేల్చుకోవాల్సి ఉంటుందన్నారు. విపక్షాల ర్యాలీలో కనీస ఉమ్మడి కార్యక్రమానికి కమిటీ ఏర్పాటు చేయడమో, డ్రాఫ్ట్ మేనిఫెస్టో కమిటీని నియమించడమో జరగలేదని, ఈవీఎంలపై మాత్రం ప్యానల్ వేశారని ఎద్దేవా చేశారు. దానిని బట్టే రాబోయే ఓటమికి విపక్షాలు ఇప్పట్నించే సాకులు వెతుకుతున్నాయనే విషయం అర్థమవుతోందని జవదేకర్ అన్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో కంటే 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి మరిన్ని ఎక్కువ సీట్లతో పాటు ఓట్ల షేర్ పెరుగుతుందని జవదేకర్ ధీమా వ్యక్తం చేశారు. గతంలో బీజేపీ సాధించిన 282 సీట్లకు అదనంగా ఈసారి పశ్చిమబెంగాల్, ఒడిశా, ఈశాన్య రాష్ట్రాల నుంచి కూడా సీట్లు వచ్చి చేరుతాయని అన్నారు.

రాహుల్ ప్రధాని అభ్యర్థే

- నా మాటల్లో తప్పేముంది
- తమిళులు కూడా కోరుకుంటున్నారు
- వారంతా రాహుల్ వైపే: స్టాలిన్



చెన్నై, జనవరి 20: తమిళనాడులోని ప్రతిపక్ష పార్టీ డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ మీడియాపై నిప్పులు చెరిగారు. రాహుల్ గాంధీకి ప్రధాని కావల్సిన అన్ని లక్షణాలు ఉన్నాయంటూ కొద్ది రోజుల క్రితం తమిళనాడులో డీఎంకే నిర్వహించిన ర్యాలీ సందర్భంగా స్టాలిన్ అన్నారు. అయితే శనివారం కోలక్‌తాలో జరిగిన ప్రతిపక్షాల ఐక్యతా సభలో ఈ విషయం గురించి స్టాలిన్ ప్రస్తావించలేదు. దీనిపై ఓ మీడియా స్టాలిన్‌ను ప్రశ్నించింది. దానికి సమాధానమిస్తూ స్టాలిన్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. '' డీఎంకే ర్యాలీలో ప్రధాని అభ్యర్థిగా కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు రాహుల్ గాంధీకి మద్దతిస్తున్నట్లు నేను చెప్పిన మాట వాస్తవమే. రాహుల్‌కు ఎందుకు మద్దతిస్తున్నారని, దాని వెనక కారణమేంటని ఓ మీడియా నన్ను అడిగింది. అప్పుడు ఆ విధంగా ప్రశ్నించిన మీడియా నిన్న రాహుల్ గాంధీ పేరును ఎందుకు సూచించలేదని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉంది. చెన్నైలో రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థి అని అన్నాను. అందులో తప్పేముంది? అది మా కోరిక. నాదే కాదు యావత్ తమిళనాడు ప్రజలూ రాహుల్‌నే కోరుకుంటున్నారు. అదే విధంగా పశ్చిమ బంగాలో కూడా ఎన్నికల తర్వాత ఏదో ఒకటి తేలుతుంది.' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు.

ఆ సమర్ధత కాంగ్రెస్‌కే ఉంది

- బీజేపీని ఎదుర్కొనే సత్తా ఉంది: తేజస్వి



పట్నా, జనవరి 20: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల బాధ్యతను సమర్థంగా నిర్వహించగలిగే సత్తా కాంగ్రెస్‌కే ఉందని ఆర్జేడీ అగ్ర నేత తేజస్వి యాదవ్ అన్నారు. అయితే ప్రాంతీయ పార్టీలకు సముచిత గౌరవం ఇస్తూ, కాంగ్రెస్ నాయకత్వం విశాల హృదయంతో వ్యవహరించాలని అన్నారు. కాంగ్రెస్ చాలా కాలం నుంచి ఉందని, ప్రస్తుతం దేశంలో రెండో అతి పెద్ద రాజకీయ పార్టీ అదేనని, దేశవ్యాప్తంగా విస్తరించిందని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలన్నిటిలోనూ ఎక్కువ స్థానాలను గెలుచుకోగలిగిన పార్టీ కూడా అదేనన్నారు. అందువల్ల కూటమిని ఏర్పాటు చేయాలనుకున్నా, నాయకత్వం వహించాలనుకున్నా ఆ పార్టీని తప్పుబట్టబోనన్నారు. అయితే ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక క్షేత్ర స్థాయి పరిస్థితులు ఉన్నాయన్న విషయాన్ని అంగీకరించాలన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో సమాజ్ వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ జట్టు కట్టిన తర్వాత అఖిలేశ్ యాదవ్, మాయావతిలతో మర్యాదపూర్వకంగా మాట్లాడానని, కాంగ్రెస్‌పై ఒత్తిడి తెచ్చేందుకే తాను ఆ విధంగా మాట్లాడినట్లు భావించరాదని స్పష్టం చేశారు.

శశికళకు ఫైవ్‌స్టార్ సౌకర్యాలు

- ఐదు రూములు.. అజంతా కుక్
- గంటలపాటు అభిమానులతో మంతనాలు
- జైల్లో కొనసాగుతున్నరాచమర్యాదలు
- ఆర్టీఐ దరఖాస్తులో వెల్లడి..



బెంగళూరు, జనవరి 20: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి శశికళ పరప్పన అగ్రహార జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. కానీ ఆమె జైలు జీవితం అత్యంత ఆహ్లాదకరంగా గడుస్తున్నట్లు ఆర్టీఐ దరఖాస్తులో వెల్లడైంది. జైళ్ల శాఖ డీఐజీ డీ. రూప తనిఖీలో వెల్లడైన అంశాలపై పదవీ విరమణ పొందిన ఐఏఎస్ అధికారి వినయ్ కుమార్ దర్యాప్తు జరిపారు. శశికళ పరప్పన అగ్రహార జైలులో శిక్ష అనుభవించేందుకు వెళ్ళడానికి ముందు 5 సెల్స్‌ను ఖాళీ చేయించినట్లు వెల్లడైనట్లు వినయ్ కుమార్ దర్యాప్తు నివేదిక వెల్లడించింది. 2017 ఫిబ్రవరి 14 ఉదయం మహిళల బ్యారక్‌లో సీ1 నుంచి సీ5 జైలు గదుల్లో నాలుగింటిలో ఖైదీలు ఉన్నారని, అదే రోజు సాయంత్రానికి ఆ నలుగురు ఖైదీలను మరొక చోటికి తరలించి, ఈ నాలుగు గదులను కూడా ఖాళీ చేయించారని రికార్డులు చెప్తున్నట్లు పేర్కొంది. శశికళకు కల్పించిన క్లాస్-ఏ సదుపాయాలను అనంతర కాలంలో ఉపసంహరించినట్లు కనిపించడం లేదని దర్యాప్తు నివేదిక తెలిపింది. ఆమె తన వ్యక్తిగత దుస్తులను ధరించేందుకు అవకాశం కల్పించారని వెల్లడవుతోందని పేర్కొంది. పరిపాలనా విభాగంలోని మొదటి అంతస్థులో ఆమెను కలవడానికి వచ్చేవారితో ఆమె సమావేశమవడానికి అవకాశం కల్పించినట్లు స్పష్టమవుతోందని తెలిపింది.ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న శశికళకు క్లాస్-ఏ సదుపాయాలను ఎందుకు కొనసాగిస్తున్నారో జైలు అధికారులు వివరించలేదని వినయ్ కుమార్ తన నివేదికలో పేర్కొన్నారు. ఇది తీవ్రమైన లోపమని పేర్కొన్నారు.

పీఎన్‌బీ ఎగ్జిక్యూటివ్‌లపై వేటు

- నీరవ్‌మోదీ కేసులో కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 20: కేంద్ర ప్రభుత్వం ఇద్దరు పంజాబ్ నేషనల్ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లను పదవుల నుంచి తొలగించింది. వీరు బ్యాంకు కార్యకలాపాలను నియంత్రించడంలో సరిగ్గా వ్యవహరించలేదని పేర్కొంది. ఆభరణాల వ్యాపారి నీరవ్ మోదీ మోసపూరితంగా రుణాలు పొందకుండా నిరోధించడంలో వీరు విఫలమైనట్లు తెలిపింది. ఈ నెల 18 నుంచి వారి సర్వీస్‌ను నిలిపివేస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో తెలిపింది.పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పదవుల నుంచి కే వీ బ్రహ్మాజీ రావు, సంజీవ్ శరణ్‌లను తక్షణమే తొలగిస్తున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. భారతీయ రిజర్వు బ్యాంకు సలహాలను వీరు పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. బ్యాంకుకు కల కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ సిస్టమ్‌ను సొసైటీ ఫర్ వరల్డ్‌వైడ్ ఇంటర్ బ్యాంక్ ఫైనాన్షియల్ టెలికమ్యూనికేషన్ (స్విఫ్ట్)తో అనుసంధానించాలని ఆర్బీఐ సూచించింది. ఈ సర్క్యులర్‌ను ఆర్బీఐ 2016లో జారీ చేసింది. కొన్ని బ్యాంకులు దీనిని అమలు చేశాయి. పీఎన్‌బీ సహా కొన్ని బ్యాంకులు అమలు చేయలేదు.బ్రహ్మాజీరావు ఈ నెలలోనూ, శరణ్ మేలోనూ పదవీ విరమణ చేయవలసి ఉంది. నీరవ్ మోదీ, ఆయన మేనమామ మెహుల్ చోక్సీ పీఎన్‌బీని దాదాపు రూ.14 వేల కోట్ల మేరకు మోసగించినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపిస్తున్నాయి. వీరి కంపెనీలకు కొందరు బ్యాంకు అధికారులు మోసపూరితంగా లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్స్‌ను 2011 మార్చి నుంచి జారీ చేసినట్లు ఆరోపణలు నమోదయ్యాయి

ఆస్పత్రి నుంచి అమిత్‌షా డిశ్చార్జి



న్యూఢిల్లీ, జనవరి 20: బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఢిల్లీలోని ఎయిమ్స్ నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ విషయాన్ని బీజేపీ ప్రతినిధి అనిల్ బలుని తెలిపారు. ఇటీవల అమిత్ షా స్వైన్ ఫ్లూ బారినపడిన విషయం తెలిసిందే. ఎయిమ్స్ ఆస్పత్రిలో ఆయన చికిత్స తీసుకున్నారు. దేవుడి దయ, అందరి అభిమానంతో తాను త్వరగా కోలుకుంటానని షా బుధవారం ట్విటర్‌లో పేర్కొన్న సంగతి తెలిసిందే.

మాయావతి ఓ హిజ్రా

- బీజేపీ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు
- నోటీసులు జారీ చేసిన మహిళా కమిషన్



న్యూఢిల్లీ, జనవరి 20: బీఎస్పీ చీఫ్ మాయావతిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎమ్మెల్యే సాధన సింగ్‌పై జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఆగ్రహం వ్యక్తం చేసింది. అభ్యంతరకరంగా ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందో చెప్పాలని ఆమెను ప్రశ్నించినట్టు ఎన్‌సీడబ్ల్యూ వర్గాలు వెల్లడించాయి. ఆమె నుంచి వివరణ కోరుతూ సోమవారం సాధారణ నోటీసులు జారీచేయనున్నట్టు సమాచారం. మాయావతిని 'హిజ్రాతో' పోల్చుతూ సాధన చేసిన వివాదాస్పద వ్యాఖ్యల వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. శనివారం కోల్‌కతాలో జరిగిన విపక్షాల ర్యాలీకి మాయావతి దూరం జరిగిన నేపథ్యంలోనే సాధన సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ''ఓ మహిళ రవికె, చీర, పెట్టీకోట్ చిరిగిపోయిన రోజే రాజకీయాల్లోకి వచ్చింది. ఆమె కారణంగా ఇప్పుడు దేశంలోని మహిళలందరికీ అవమానం జరుగుతోంది. ఆమె హిజ్రా కంటే దారుణం. ఎందుకంటే ఆమె ఆడా కాదు, మగా కాదు..'' అని సాధన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను సుమోటోగా తీసుకోనున్నట్టు మహిళా కమిషన్ వర్గాలు వెల్లడించాయి. 1995లో లక్నోలోని ఓ అతిథి గృహం వద్ద సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు మాయావతిపై వేధింపులకు పాల్పడిన ఘటనను ఉటంకిస్తూ సాధన సింగ్ ఇలా మాట్లాడినట్టు చెబుతున్నారు. వాస్తవానికి ఎస్పీ, బీఎస్పీ మధ్య సుదీర్ఘ కాలం పాటు వైరం కొనసాగటానికి ఈ సంఘటనే కారణంగా చెబుతారు. కాగా సాధన వ్యాఖ్యలపై బీఎస్పీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ''మా పార్టీ అధినేత మాయావతిపై ఆమె చేసిన వ్యాఖ్యలు బీజేపీ స్థాయికి అద్దం పడుతున్నాయి. ఎస్పీ-బీఎస్పీ పొత్తుపై ప్రకటన వెలువడిన తర్వాత బీజేపీ నేతలు మతిస్థిమితం కోల్పోయారు. వాళ్లను ఆగ్రా, రాయ్‌బరేలీ మెంటల్ ఆస్పత్రుల్లో చేర్పించాలి...'' అని బీఎస్పీ నేత ఎస్సీ మిశ్రా పేర్కొన్నారు.

కోహ్లీ రికార్డుని అధిగమించిన ఆమ్లా

పోర్ట్ ఎలిజబెత్: ఈ మధ్యకాలంలో క్రికెట్‌లో ఏ రికార్డు బద్దలుకొట్టాలన్నా అది టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీకే సాధ్యం. ఈ రన్‌మెషీన్ అంతటి సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. అయితే అలాంటి కోహ్లీ రికార్డును కూడా బీట్ చేశాడు సౌతాఫ్రికా ఓపెనర్ హషీమ్ ఆమ్లా. పాకిస్థాన్‌తో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో సెంచరీ చేసిన ఆమ్లా.. విరాట్‌ను వెనక్కి నెట్టాడు. వన్డేల్లో వేగంగా 27 సెంచరీల మార్క్ అందుకున్న ప్లేయర్‌గా ఆమ్లా నిలిచాడు. విరాట్ 169 ఇన్నింగ్స్‌లో ఈ మార్క్ అందుకోగా.. ఆమ్లా 167 ఇన్నింగ్స్‌లోనే 27 సెంచరీలు చేయడం విశేషం. కోహ్లీ కంటే ముందు సచిన్ (254 ఇన్నింగ్స్) పేరిట ఈ రికార్డు ఉంది. 2017, జనవరిలో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ ఆ రికార్డును బ్రేక్ చేశాడు. రెండేళ్ల కిందటి కోహ్లీ రికార్డును ఇప్పుడు ఆమ్లా తిరగరాశాడు. అయితే ఈ రికార్డు సెంచరీ కూడా సౌతాఫ్రికాను గెలిపించలేకపోయింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ 5 వికెట్ల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే.

మా ఓటమికి ఎవ్వరూ బాధ్యులు కారు

- ఆస్ట్రేలియా కెప్టెన్ ఆరోన్ ఫించ్

మెల్‌బోర్న్: భారత్‌తో జరిగిన వన్డే సిరీస్ కోల్పోవడంపై ఎవర్నీ నిందించలేమని ఆస్ట్రేలియా వన్డే కెప్టెన్ ఆరోన్ ఫించ్ అన్నాడు. జట్టులో ఆటగాళ్లందరూ విజయం కోసం ప్రయత్నించారని ఫించ్ తెలిపాడు. వన్డే సిరీస్ కోల్పోవడంపై ఫించ్ మీడియాతో మాట్లాడుతూ... 'పరిమిత ఓవర్లలో ఆడేటప్పుడు ఒకప్పుడు మా బ్యాట్స్‌మెన్ చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఆ సమస్యను మేం దాదాపుగా అధిగమించాం.



మూడు వన్డేల్లోనూ బాగానే బ్యాటింగ్ చేశాం. అందులో ఎంతో అభివృద్ధి సాధించాం. బ్యాటింగ్ సమస్యకు ఇప్పుడిప్పుడే సమాధానం దొరుకుతోంది. కెప్టెన్‌గా ఈ విషయం నన్ను కలవరపెట్టేది. కానీ టీమిండియాతో జరిగిన మూడు వన్డేల తర్వాత నాకు జట్టుపై కాస్త నమ్మకం వచ్చింది. సిరీస్ గెలవడం కంటే ముందు ఆటను మెరుగుపరుచుకుంటే మ్యాచ్‌లో విజయం సాధించడం పెద్ద సమస్య కాదు. నా బ్యాటింగ్ శైలిలో కూడా మార్పు వచ్చినందుకు సంతోషంగా ఉంది. ఫలానా బౌలర్ లేదా బ్యాట్స్‌మెన్ కారణంగా సిరీస్ కోల్పోయామనే సమస్య మాకు లేదు. మా ఓటమికి ఎవరూ బాధ్యులు కారు. మా జట్టులో ప్రతి ఒక్కరూ బాగా ఆడారు' అని ఫించ్ ఆటగాళ్లపై ప్రశంసలు కురిపించాడు. టీమిండియాతో మ్యాచ్‌ల తర్వాత ఆసీస్..శ్రీలంకతో టెస్టులు ఆడనుంది. ఈ పర్యటనకు ఫించ్ దూరం కానున్నాడు. బ్యాటింగ్‌ను మరింత మెరుగుపరుచుకోవడానికి తనకో మంచి అవకాశం దొరికిందని.. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటానని ఫించ్ ముగించాడు తెలిపాడు.

- టోర్నీ నుంచి నిష్క్రమించిన ఫెడరర్, కెర్బర్
- క్వార్టర్స్‌కు చేరిన నాదల్
- ఆస్ట్రేలియన్ ఓపెన్

ఆష్‌బార్టీ సంచలనం

ప్రీ క్వార్టర్స్‌లో షరపోవాను చిత్తు చేసిన బార్టీ



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో స్టార్ టెన్నిస్ ప్లేయర్లు షరపోవా (రష్యా), రోజర్ ఫెడరర్ (స్విట్జర్లాండ్), కెర్బర్ (జర్మనీ) టోర్నీ నుంచి వైదొలిగారు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భాగంగా ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్స్‌లో మాజీ చాంపియన్ మారియా షరపోవా (రష్యా) కథ ముగిసింది. ఇక్కడ జరిగిన ప్రీక్వార్టర్ మ్యాచ్‌లో క్రికెటర్ కమ్ టెన్నిస్ స్టార్ ఆష్‌బార్టీ (ఆస్ట్రేలియా)ఈ రష్యాస్టార్‌ను మట్టికరిపించింది. షరపోవాపై 4-6, 6-1, 6-4 తేడాతో ఆష్‌బార్టీ విజయం సాధించింది. ఈ విజయంతో 22 ఏళ్ల ఆష్‌బార్టీ తొలిసారిగా గ్రాండ్‌స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. తొలి రౌండ్ షరపోవా ధాటికి కాస్త తడబడిన బార్టీ తిరిగి రెండో రౌండ్‌లో రెచ్చిపోయి ఆడింది. షరపోవాకు ధీటుగా రెండో రౌండ్‌లో 6-1తో విజయం సాధించింది. ఇక నిర్ణయాత్మక చివరి మూడో సెట్‌లో కూడా బార్టీ షరపోవాకు షాకిచ్చింది. ఈ నిర్ణయాత్మక రౌండ్‌లో షరపోవా 4-6తో బార్టీపై ఓడిపోయి టోర్నీ నుంచి వైదొలిగింది.

తొలి సారి క్వార్టర్‌ఫైనల్‌కు చేరిన బార్టీ...

2014లో టెన్నిస్‌కు విరామం ఇచ్చి అనూహ్యంగా క్రికెట్ ఆడిన ఆష్‌బార్టీ.. మహిళల బిగ్‌బాష్‌లీగ్‌లో బ్రిస్బేన్ హీట్ జట్టుకు ప్రాతినిథ్యం వహించింది. టెన్నిస్ రాకెట్ వదిలి బ్యాట్ పట్టుకున్నఈ యంగ్ లేడీ క్రికెట్‌లోనూ అదరగొట్టింది. లీగ్ అరంగేట్ర మ్యాచ్‌లోనే 29 బంతుల్లో 37 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. అనంతరం మళ్లీ టెన్నిస్ రాకెట్ పట్టుకున్న ఆష్‌బార్టీ గతేడాదే కెరీర్ బెస్ట్ 15వ ర్యాంకును సొంత చేసుకుంది. ఇక తాజాగా ఐదు గ్రాండ్ స్లామ్‌లు గెలిచిన టెన్నిస్ దిగ్గజం షరపోవాను మట్టికరిపించి ఔరా అనిపించింది. కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ క్వార్టర్ ఫైనల్ చేరింది.

కెర్బర్‌కు కొలిన్స్ చెక్...

మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్స్‌లో జర్మనీకి చెందిన రెండో సీడ్ కెర్బర్‌కు అమెరికాకు చెందిన కొలిన్స్ గట్టి షాక్ ఇచ్చింది. ఆదివారమిక్కడ జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో కెర్బర్ 0-6, 2-6తో కొలిన్స్ చేతిలో ఘోర పరాజయా న్ని చవిచూసింది. 56 నిమిషాలపాటు సాగిన ఈ మ్యాచ్ లో కెర్బర్ ఏ సెట్‌లోనూ కొలిన్స్‌ను ఎదురుకోలేకపోయింది.

ఫెడరర్‌కు చుక్కెదురు...

స్విట్జర్లాండ్ టాప్ ప్లేయర్ రోజర్ ఫెడరర్‌కు ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ప్రీ క్వార్టర్స్‌లో షాక్ తగిలింది. ఆదివారమిక్కడ జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో ఫెడరర్ 7(13)-6(11), 6(3)- 7(7), 5-7, 6(5)- 7(7)తో గ్రీస్‌కు చెందిన అనామక ఆటగాడు స్టీఫోన్స్ చేతిలో ఓడిపోయి టోర్నీ నుంచి వైదొలిగాడు.

నాదల్ అలవోకగా గెలుపు...

స్పెయిన్‌బుల్ రఫెల్ నాదల్ ఆస్ట్రేలియా ఓపెన్‌లో వరుస విజయాలతో దూసుకెళ్తున్నాడు. ఇక్కడ జరిగిన పురుషుల ప్రీ క్వార్టర్స్ మ్యాచ్‌లో రఫెల్ నాదల్ (స్పెయిన్) 6-0, 6-1, 7(7)-6(4)తో చెక్ రిపబ్లిక్‌కు చెందిన థోమస్ బర్డిచ్‌పై గెలుపొందాడు. ఈ విజయంతో నాదల్ క్వార్టర్ స్‌కు చేరుకున్నాడు. ఇక్కడ జరిగిన మరో మ్యాచ్‌లో బల్గేరియాకు చెందిన డిమిత్రోవ్ 5-7, 6(6)-7(8), 7(7)-6(1), 5-7తో అమెరికాకు చెందిన ఫ్రాన్సెస్ టైఫోయి చేతిలో ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించాడు.

స్టీఫోన్స్

ఫెడరర్

కెర్బర్

నాదల్

షరపోవా

పాండ్య ప్రపంచకప్ ఆడతాడు

- ఆసీస్ మాజీ కెప్టెన్ క్లార్క్



సిడ్నీ : మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలతో సస్పెన్షన్‌కు గురైన టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య కచ్చితంగా 2019 ప్రపంచకప్ ఆడుతాడని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ అభిప్రాయపడ్డాడు. పాండ్య భారత జట్టులో కీలక ఆటగాడని, జట్టు సమతూకంగా ఉండాలంటే పాండ్య ఉండాల్సిందేనని క్లార్క్ చెప్పుకొచ్చాడు. కాఫీ విత్ కరణ్ షోలో పాండ్య, రాహుల్‌లు ఒళ్లు మరిచి మహిళల పట్ల అశ్లీలంగా మాట్లాడటంతో తీవ్రదుమారం రేగడం.. బీసీసీఐ వారిపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై క్లార్క్ నేరుగా మాట్లాడకుండా పరోక్షంగా ప్రస్తావిస్తూ పాండ్యకు మద్దతు తెలిపాడు. 'నైపుణ్యం ఉన్న ఆటగాడైన పాండ్య భారత జట్టుకు చాలా అవసరం. ఒంటరిగా మ్యాచ్‌లను గెలిపించే సత్తా హార్దిక్‌కు ఉంది. అతను ప్రపంచకప్‌లో కచ్చితంగా ఆడుతాడు. ఎంత డబ్బు సంపాదించావనేది అనవసరం. గౌరవ, మర్యాదలే ముఖ్యం. పెద్దలను గౌరవించడం నుంచే ఇది అలవాటవుతోంది. ఇక ప్రొఫెషనల్ ఆటగాళ్లు చాలా మందికి రోల్ మోడల్స్. వారిని అందరు గుర్తుపడుతారు. కావున వారంతా చాలా బాధ్యతగా వ్యవహరించాలి. ప్రతి ఒక్కరు తప్పు చేస్తారు. కానీ ఆ తప్పును గుణపాఠంగా తీసుకొని ముందుకు సాగడమే చాలా అవసరం' అని పాండ్య వ్యాఖ్యలను క్లార్క్ పరోక్షంగా ప్రస్తావించాడు. ఇక ఈ వివాదాన్ని పరిష్కరించడంలో బీసీసీఐ తీరుపై మాజీ క్రికెటర్లు, అభిమానులు మండిపడుతున్నారు. ప్రపంచకప్ ముందు ఈ యువ ఆటగాళ్లకు ప్రాక్టీస్ చాలా అవసరమని, వెంటనే ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని బీసీసీఐ అధికారులు డిమాండ్ చేస్తున్నారు.

చిన్నోడే కానీ గట్టోడే...



ముంబై: ధోనీ హవాలో భారత జట్టు మరో వికెట్ కీపర్ గురించి ఆలోచించాల్సిన అవసరమే లేకుండా పోయింది. అన్ని ఫార్మాట్లలోనూ అతడు జట్టును విజయపథంలో నడిపించగలిగాడు. కానీ టెస్టుల నుంచి ధోనీ తప్పుకొన్నాక ప్రత్యామ్నాయ కీపర్ కోసం జట్టు చాలా రోజులుగా టీమమిండియా అన్వేషించింది. దినేశ్ కార్తీక్, సాహా, పార్థీవ్ పటేల్ పోటీలో నిలిచినా ఎవరూ ఆ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోయారు. కానీ ఆ పరీక్ష యువ ఆటగాడు రిషబ్ పంత్ దగ్గర మాత్రం ఆగింది. జట్టులోకి వచ్చిందే తడవు అందరినీ ఆకట్టుకుంటూ దూసుకెళుతున్నాడు. టెస్టు ఫార్మాట్‌లో చోటును సుస్థిరం చేసుకుని ధోనీ వారసుడనిపించుకుంటున్నాడు. భవిష్యత్‌లోనూ అన్ని ఫార్మాట్లలోనూ కీపర్‌గా పోటీలో ముందున్నాడు.

పంత్ సూపర్ షో...

యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్ క్రికెట్ కెరీర్ చాలా చిన్నది. 21 ఏళ్ల ఈ ఢిల్లీ కుర్రాడు గతేడాదే వన్డే, టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. 2017లో టీ20 జట్టులోకి వచ్చిన అతడు.. ఇప్పటిదాకా అన్ని ఫార్మాట్లలో కలిపి ఆడింది 22 మ్యాచ్‌లే. ఇందులో 10 టీ20లు, 3 వన్డేలు.. 9 టెస్టులున్నాయి. కానీ అప్పుడే తన ఆటతీరుతో విమర్శకుల ప్రశంసలతో పాటు పలు రికార్డులను అధిగమించాడు. ముఖ్యంగా టెస్టుల్లో అతడు ఎదుగుతున్న తీరు భవిష్యత్ తారను చూపుతోంది. ఆడిన 15 ఇన్నింగ్స్‌ల్లో అతడి సగటు 49.71గా ఉండడం విశేషం. ఇందులో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా పర్యటనల్లో అతడు చేసిన శతకాలు క్రికెట్ దిగ్గజాలను సైతం ఆశ్చర్యపరిచాయి. ఆసీస్ మాజీ కెప్టెన్ పాంటింగ్ అయితే 'మరో గిల్‌క్రిస్ట్ తయారవుతున్నాడు' అని కితాబివ్వడం.. కెరీర్ ఆరంభ దశలోనే ఉన్న పంత్ ఘనతను సూచిస్తుంది. ఆరంభం నుంచే బౌలర్లపై ఎదురుదాడికి దిగడం పంత్ శైలి. గిల్‌క్రిస్ట్ కూడా ఇలాగే లోయరార్డర్‌లో దిగి పేసర్లను ఆటాడుకునేవాడు. మరోవైపు వన్డే ప్రపంచకప్ తర్వాత ధోనీ కెరీర్‌కు ముగింపు పలికితే పంత్ అన్ని ఫార్మాట్లలో జట్టుకు కీపర్‌గా కొనసాగే అవకాశాలెక్కువగా ఉన్నాయి. ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగు టెస్టుల్లో పుజారా (521) తర్వాత పంత్ ఎక్కువ పరుగులు (350) సాధించాడు. అయితే అతడి కీపింగ్ సామర్థ్యం మరింత మెరుగవ్వాల్సి ఉన్నా అనుభవంలో రాటుదేలుతాడనడంలో సందేహం లేదు.

రిషబ్ రికార్డులు

సిక్సర్‌తో ఖాతా తెరిచి: గతేడాది ఇంగ్లాండ్ పర్యటనలోనే పంత్ టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. తొలి రెండు మ్యాచ్‌ల్లో బెంచ్‌కే పరిమితమైనా మూడో టెస్టులో చోటు దక్కించుకున్నాడు. ఎలాంటి బెరుకు లేకుండా క్రీజులోకి వచ్చిన పంత్ తన మార్క్‌ను ఘనంగానే చాటాడు. లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో రెండో బంతినే సిక్సర్‌గా బాదాడు. తద్వారా టెస్టు ఫార్మాట్‌లో సిక్సర్‌తో పరుగుల ఖాతా తెరిచిన తొలి భారత క్రికెటర్‌గా.. ప్రపంచ క్రికెట్‌లో 12వ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.

తొలి శతకం: లండన్‌లో జరిగిన చివరిదైన ఐదో టెస్టులో రిషబ్ శతకం సాధించి మరో ఘనతను అందుకున్నాడు. ఇది అతడికి రెండో టెస్టు. భారత వికెట్ కీపర్లలో అప్పటిదాకా ఇంగ్లాండ్‌లో ఎవరూ మూడంకెల స్కోరు చేయలేదు. ఈ మ్యాచ్‌లో భారత్ ఓడినా పంత్ 146 బంతుల్లో 114 పరుగులతో మెరిశాడు. అంతకుముందు ధోనీ చేసిన 92 పరుగులే ఇంగ్లాండ్‌లో అత్యధికం. అలాగే టెస్టుల్లో సెంచరీ చేసిన రెండో పిన్నవయస్కుడి (20 ఏళ్ల 342 రోజులు)గా అజయ్ రాత్రా (20 ఏళ్ల 148 రోజులు) తర్వాత నిలిచాడు.

అత్యధిక క్యాచ్‌లు పట్టిన కీపర్‌గా: ఆస్ట్రేలియా టూర్‌లో భారత్ ఆరంభ టెస్టు నెగ్గి చరిత్ర సృష్టించింది. అయితే ఇదే మ్యాచ్‌లో పంత్ టెస్టుల్లో అత్యధిక క్యాచ్ (11)లు పట్టిన కీపర్‌గా జాక్ రస్సెల్, డివిలియర్స్ సరసన నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆరు క్యాచ్‌లు పట్టిన అతడు రెండో ఇన్నింగ్స్‌లో ఐదు క్యాచ్‌లు అందుకున్నాడు. ఈక్రమంలో సాహా 10 క్యాచ్‌ల రికార్డును అధిగమించాడు. ఓ టెస్టు సిరీసలో ఎక్కువ (20) క్యాచ్‌లు పట్టిన భారత కీపర్ కూడా పంతే.

ఆసీస్‌పై రికార్డు శతకం: ఆసీస్ గడ్డపై పంత్ చేసిన శతకం పలు రికార్డులను తిరగరాసింది. సిడ్నీలో జరిగిన నాలుగో టెస్టులో అతడు అజేయంగా 159 పరుగులు సాధించాడు. దీంతో ఆసీస్‌లో సెంచరీ చేసిన తొలి భారత వికెట్ కీపర్‌గా నిలవడంతో పాటు విదేశాల్లో ధోనీ చేసిన అత్యధిక స్కోరు (2006లో పాక్‌పై 148)ను దాటేశాడు. ఓవరాల్‌గా వ్యక్తిగత స్కోర్లకు సంబంధించి ధోనీ (224), బుధి కుందేరన్ (192) తర్వాత మూడో భారత వికెట్ కీపర్‌గా పంత్ ఉన్నాడు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam publications private limited, Printed at JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, Survey No:127, Plot No:12, Mallapur Village, Nacharam, Medchal District. Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade,4th&5th Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-46519999. E-mail Id: editor@manamnews.com.